Regd. No. H. 18.

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 5-6-70

AWAIT
OPENING
★★★
Bombay Dyeing
Mills Show Room
AT NELLORE

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 22

6-6-70 శనివారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
The Battle for
ANZIO
భయంకర రక్తసిక్త అంజియో యుద్ధం!
సినిమాస్కోపు - కలరు.

ఖైరతాబాద్ ఎన్నిక-

తెలంగాణ వుద్యమంవలెనే ఈ ఎన్నిక ప్రచారంకూడా హింసాకాండతో ప్రారంభమైంది!

రాష్ట్ర శాసనసభకు రాజధాని నగరంలోని ఖైరతాబాదు నియోజకవర్గం నుంచి జరుగబోతున్న ఉపఎన్నిక, రాష్ట్ర భవిష్యత్తుగూర్చి ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు చక్కని అవకాశం. ఇరు పక్షాలుకూడా ఈ ఎన్నికావకాశాన్ని ఆ విధంగానే భావించి ప్రచారానికి పూనుకొనివుంటే, ప్రజాస్వామిక పద్ధతిన ఒక జటిలమైన సమస్యా పరిష్కారానికి దోహదం జరిగేది. కాని ఎన్నిక ప్రచార ధోరణి తప్పుదారిని బట్టింది. తెలంగాణా వుద్యమం ప్రారంభం కావడమే హింసాకాండతో ప్రారంభమైంది. అట్లాగే ఈ ఎన్నిక ప్రచారంకూడాను.

క్రితంవారం, కాంగ్రెస్ అభ్యర్థి ఎస్. యాదగిరికి, స్వర్గీయ గురుమూర్తిగారికి కుడిభుజంగానూ వున్న మాజీమేయరు కొండా రెడ్డిని నగర పొలిమేరల్లోని ఫతేపూర్ పేటలో ప్రచారం చేస్తూవుండగా రాత్రి పూట, ఎవరో తీవ్రంగా కొట్టారు. ప్రత్యేక తెలంగాణావారే అలా చేశారని భావించబడుతున్నది.

ఆ రాత్రే పోలీసులు ఇందుకు బాధ్యుడనుకున్న ఒకవ్యక్తిని అరెస్టుచేసి పోలీసు స్టేషను లాకప్‌లో వుంచారు. మరునాడు ఉదయం, యాదగిరిగారు ఆయన సహచరులు కొందరు, పేరుమోసిన పహిల్వాన్ సయ్యద్‌ను వెంటబెట్టుకొని లారీల్లో సనత్ నగర్ వెళ్ళారు. వీరితో పోలీసులుకూడా వున్నారు. పోలీసులు జోక్యం కలిగించుకొనకపోతే, ఆ రోజున పెద్ద దొమ్మీ జరిగి వుండేది. ఐతే అంతటితో పోలేదు. ఈ రాష్ట్ర సమైక్యతా పరిరక్షణకు కంకణం కట్టుకున్న వీరు పోలీసు స్టేషనుకుపోయి నిర్బంధంలోనున్న వ్యక్తిని పోలీసుస్టేషను లోనే చితకకొట్టారు.

దీన్నాధారంగా తీసుకొని నగరపోలీసు కమిషనరు నగరమంతటా సభలను ఊరేగింపులను, సమావేశాలను నిషేధిస్తూ

> ### ఆంధ్రప్రాంతీయుల ఓట్లు 10 వేలు
>
> ఖైరతాబాదు నియోజకవర్గంలో ఆంధ్రప్రాంతంవారి ఓట్లు 10 వేలు వున్నాయని, అందువల్ల ప్రదేశ్ కాంగ్రెస్‌అభ్యర్థి గెలువడం ఖాయమని ఒక మాజీమంత్రి అన్నారు. సూచనలుకూడా ఆవిధంగానే వున్నాయి.

ఆంక్ష పెట్టారు. ఉపఎన్నికకు ప్రచారం, అదివరకు కనివిని ఎరగనట్టి వాతావరణంలో జరుగబోతున్నది. అభ్యర్థులు, వారి ప్రచారకులు వోటర్లను ఇళ్లలోనే కలుసుకుని కేన్వాసింగ్ చేస్తున్నారు.

ఒకరకంగా ప్రత్యేక రాష్ట్రవాదులు ముందు హింసకు దిగి అవిజ్ఞతను ప్రదర్శించారనే చెప్పవలసివుంటుంది. ప్రచారోద్యమం ప్రారంభం కాగానే తెలిసిన సత్యమేమంటే, ఆ నియోజకవర్గంలో, పోలీసులు ఆంక్షలను విధించే వరకు ప్రత్యేక రాష్ట్రవాదులు మినహా మరెవరు కూడా సభలను సమావేశాలను చేసే స్థితిలో లేరు. పోలీసుల ఆంక్షలమూలంగా, వారికా అవకాశం లేకుండాపోయింది. ఉభయ పక్షాలు సమానమైన స్థితిలోకి వచ్చారు.

ప్రభుత్వంకూడా కాంగ్రెసుపార్టీ అభ్యర్థికి అనుకూలంగా కొన్ని చర్యలు తీసుకున్నది. సనత్‌నగర్ పారిశ్రామిక కార్మిక గృహాల్లో నుంటున్న ప్రభుత్వోద్యోగులకు ఆ ఇళ్లను హైర్-పర్చేజ్ పద్ధతిని అమ్మడానికి నిశ్చయించింది. ఈ ఇళ్లను 1955 లో ఆనాటి హైదరాబాదు ప్రభుత్వం సనత్ నగర్ పారిశ్రామిక ప్రాంతంలో పని చేస్తున్న కార్మికుల కోసమై నిర్మించింది. కాని అప్పటికింకా వాటి నెవరికీ కేటాయించలేదు. ఇంతలో ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగింది. కర్నూలునుంచి ఇక్కడికి వచ్చిన ప్రభుత్వోద్యోగులకు వీటిని తాత్కాలికంగా నని చెప్పి అద్దెలకు ఇచ్చారు. ఈ పన్నెండు సంవత్సరాల నుంచి వీరంతా తమకే ఇళ్లను అమ్మవలసిందిగా కోరుతున్నారు. ప్రభుత్వం పట్టించుకొనలేదు. చివరికి సోమవారంనాటి మంత్రివర్గ సమావేశంలో ఈ కోరికను మన్నిస్తూ తీర్మానించారు. ఈ సనత్‌నగర్ ప్రాంతం ఖైరతాబాదు నియోజకవర్గపు భాగం. ఇక్కడ కనీసం 5,000 వోట్లు వున్నాయి. వీరంతాకూడా ఆంధ్ర ప్రాంతంవారు. ప్రభుత్వ నిర్ణయంలో వుద్దేశం ఇంకా వివరించ నవసరంలేదు.

ఖైరతాబాద్ నియోజకవర్గానికి అభ్యర్థిని నిర్ణయించడం విషయంలో ప్రత్యేక రాష్ట్రవాద నాయకుల్లో కలిగిన అనైక్యతా వాదాలలోకైనది. డా॥ చెన్నారెడ్డిగారు ప్రజా సమితి అభ్యర్థిగా నాగం కృష్ణగారిని ఎంపిక చేయడంలో అవలంబించిన పద్ధతి కొండా లక్ష్మణ్ బాపూజీ మొదలైన నాయకులకు ఏమాత్రం నచ్చలేదు. వీరంతా కలిసి చెన్నారెడ్డిగారి ధోరణి నియంతృత్వంగా ఉందని వేరే అభ్యర్థి ఎస్. ఆర్. వెంకటేశం (మాజీ సికిందరాబాదు మేయరు) గారిని నిలబెట్టారు.

ఖైరతాబాదు ఉపఎన్నికలో ఓటమి సంభవిస్తే అది ప్రత్యేక రాష్ట్రవాదానికి తీవ్రమైన ఆఘాతం కావడమేకాక తమతమ రాజకీయ భవిష్యత్తుకుకూడా హానికరమని భావించి వి.బి. రాజు, నూకల రామచంద్రా రెడ్డి ప్రభృతులు తీవ్రంగా కృషిచేసి, వెంకటేశంగారిచేత అభ్యర్థిత్వాన్ని ఉపసంహరింపజేసారు. ఐతే ఈ ఉపసంహరణ తరువాతకూడా చెన్నారెడ్డిగారు అవలంబించిన వైఖరి, లక్ష్మణ్ ఆదిగాగల నాయకుల్లో

నెల్లూరులో భారత రాష్ట్రపతి



రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ఆయన సతీమణి శ్రీమతి సరస్వతీబాయి తిరుపతి నుండి ఢిల్లీకిపోతూ నెల్లూరుస్టేషనులో ఆగినప్పటి చిత్రం. కుడివైపు చివర కనపడే తెల్లతల శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య.

తీవ్రమైన ఆగ్రహాన్ని అసంతృప్తిని కలిగించింది. దీనివల్ల వారంతా మనస్ఫూర్తిగా నాగం కృష్ణగారి ప్రచారంలో పాల్గొనకపోవచ్చని, ఇది కాంగ్రెస్ అభ్యర్థికి అను

—కొరవ 7 వ పేజీలో



గునుపాటి రామచంద్రారెడ్డి

≡ కృతజ్ఞత ≡

నెల్లూరుజిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గంనుండి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడుగా నిర్పోటీగా ఎన్నుకున్నందుకు ఓటరు మహాశయులందరికి నా ధన్యవాదములు తెలియజేస్తున్నాను. నన్ను కాంగ్రెస్ అభ్యర్థిగా నిర్ణయించిన పూజ్యులు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి; నా అభ్యర్థిత్వానికేకాక, నా ఘన విజయానికి కంకణబద్ధులై కృషిచేసి గడంగిన మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి, జి. ప. ఛైర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారలకుకూడా నా కృతజ్ఞతాంజలులు ఘటిస్తున్నాను. శాసనమండలిద్వారా మండల శ్రేయస్సుకు, ప్రజాభ్యుదయానికి శక్తివంచనలేకుండా కృషి చేయగలనని మనవిచేయుచున్నాను.

విధేయుడు,

గునుపాటి రామచంద్రారెడ్డి.

మీ అభిమాన

మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు

అప్రూవ్డ్ రిటైల్ క్లాత్ షో రూము

ట్రంకురోడ్డు (ఫోన్: 990) నెల్లూరు.

మీ అభిరుచులకు, క్రొత్త డిజైన్లకు

ఎల్లప్పుడు ఆహ్వానితులు

నెల్లూరు పట్టణములో మిల్లువారిచే అనుమతిపొందిన ఏకైకషాపు.

మీ సహృదయ సహకారములతో

అనుమతిపొందిన
మీ అభిమాన

తొండెపు బ్రదర్సు.

ఇంటి నివేశ స్థలముల విక్రయం

నెల్లూరుటౌను పెద్దహాస్పిటల్, ఇండస్ట్రియల్ ఎస్టేటు సమీపమున కొండాయపాళెంలోజేరిన కాల్ది సుబ్బారెడ్డిగారి తోట అను ప్రదేశములో షుమారు 100 అంకణములు యింటిస్థలము ఒకప్లాటు, మరి 50 అంకణముల ప్లాటు విక్రయించబడును.

కొండాయపాళెంగ్రామంలోచేరిన పట్టా 48, సర్వేనెం. 407 రులో సైతసంబరదిన ప్లాట్లువున్నవి.

వివరములకు:

ఆనం బాలిరెడ్డి

తొంబరంవారివీధి - పత్తేఖాన్‌పేట,

నెల్లూరు.

హరిజన బాల, బాలికల హాస్టళ్లు

చిన్నచెరుకూరు - నెల్లూరు తాలూకా.

హాస్టళ్లు 8-6-70 తేది తెరువబడినవి. హరిజన, గిరిజన ఎరుకల బాలబాలికలకు 3 వ తరగతినుండి 7 వ తరగతివరకు ప్రవేశము యివ్వబడును. వెంటనే సీట్లు రిజర్వు చేసికొనేది.

వి. నాగేశ్వరరావు,

వార్డను.

ప్రభుత్వ కుష్ఠురోగుల ఆసుపత్రి-నెల్లూరు

టెండరు నోటీసు

ఆహారపదార్థములు, యితర సామగ్రి సరఫరా చేయుటకు సీలుటెండర్లు...

1970-71 వ సంవత్సరమునకు, నెల్లూరులోని ప్రభుత్వ కుష్ఠురోగుల ఆసుపత్రికి అవసరమైన ఆహారపదార్థములు సరఫరా చేయుటకు సీలుచేసిన టెండర్లు కోరడమైనది.

టెండర్లను తే 20-6-70 ది మధ్యాహ్నం 2 గంటలలోగా శ్రీ డివిజనల్ హెల్తు సూపరింటెండెంటు, నెల్లూరు వారికి పంపుకొనవలయును. సదరు టెండర్లు తే 20-6-70 ది శనివారము మధ్యాహ్నము 2 గంటలకు టెండరుదార్లు లేక మరియు వారి ఏజంటు సమక్షములో శ్రీ నెల్లూరు డివిజనల్ హెల్తు సూపరింటెండెంటు గారిచే నెల్లూరులోనివారి కార్యాలయములో తెరువబడును.

టెండరు షరతులుత్యాదులు, ఆసుపత్రికి కావలసిన సామగ్రి వివరములు, టెండర్లు ఫారములు, దరఖాస్తుదారులకు శ్రీ డివిజనల్ హెల్తు సూపరింటెండెంటువారి కార్యాలయము, నెల్లూరు వద్ద లభించగలవు. ఒక్కొక్క గ్రూపు వస్తువుల టెండరు ఫారము క్రయంకింద రూ 5/-లు (ఐదు రూపాయలు) చలాను ప్రతి దరఖాస్తుతో జతపరచవలయును. ఆసుపత్రికి అవసరమైన ఆహారపదార్థములు, యితర వస్తువులు, 7 గ్రూపులుగా విభజింపబడినవి. టెండరు ఫారముల అమ్మకముపై సేల్సు టాక్సు రొఖ్ఖముగా వసూలు చేయుబడును.

టెండరు ఫారముల క్రయం ప్రతి గ్రూపుకు రూ 5/-లు వంతున చలానుల ద్వారా చెల్లించవలెను.

ఈ చలానులు XXIII మెడికల్ (i) యునైటెడియస్ అనుభాతకు స్టేటుబ్యాంకు బ్రాంచిలలో గాని, ప్రభుత్వ ఖజానాలలో గాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు, జమకట్టవలెను.

తే 10-6-70 ది నుండి 18-6-70 వరకు నెల్లూరు శ్రీ డివిజనల్ హెల్తు సూపరింటెండెంటువారి కార్యాలయములో టెండరు ఫారములు విక్రయించబడును.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

నెల్లూరు.

జమీన్‌రైతు

శ్రీ సాధారణ జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి 5-6-70

పరిమితుల సమస్యలు

పల్లెటూళ్ళలోని వ్యవసాయ భూములకు పరిమితులు ఎప్పుడు విధింపబడినాయో, పట్టణాలలోని ఆస్తులకు పరిమితులు తప్పవనేది తెలిసిన విషయమే. అసలు పరిమితులు విధించడం అవసరమనే నిర్ణయానికి వచ్చినప్పుడు, అది పల్లా పట్టణమా అనే తేడాలేదు. సమాజంలోని ఆర్థిక నిమ్నోన్నతాలను సరిచేయాలను కున్నప్పుడు, అన్నీ ఆ పరిధిలోకి రాక తప్పదు.

భూసంస్కరణల వివాదం స్వాతంత్ర్యం వచ్చిన ప్పటి నుండి వినబడుతున్నది. అన్నిరాష్ట్రాలు పేరుకు చట్టాలుకూడా చేసాయి. కాంగ్రెస్ మహాసభ జరిగినప్పుడంతా చెవులు దిబ్బలుపొయ్యేటట్లు నాయకులు ఈ విషయంమీదనే మాట్లాడుతుంటారు. కాని ప్రత్యక్షంగా చూస్తే ఈ చట్టాలవల్ల భూస్వాములకు పోయిందేమీలేదు; పేదవారికి వచ్చిందేమీలేదు. ఇప్పుడు పట్టణాలలోని ఆస్తులకు పరిమితులు విధించ సంకల్పిస్తున్నారు. ఐదు లక్షలకు మించిన పట్టణ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని, లేక అధిక పన్నులద్వారా ఆ ఆస్తులను నిరుత్సాహపరచాలని కేంద్ర ప్రభుత్వ వుద్దేశ్యం. దీనికి సంబంధించిన శాసనాలు రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలట. ఈ విషయంలో కేంద్రం రాష్ట్రాలను ఆదేశిస్తున్నది. ఇక ఈ చట్టాలు ఎప్పుడు రాబోతాయో, ఎప్పుడు అమలు జరగబోతాయో అనేది వేరేవిషయం.

దేశంలో అశాంతివుంది, అలజడివుంది. ఈ అశాంతి అలజడి కేవలం ఆర్థిక అసమానత్వాల వల్లనేనా అనేది చర్చనీయాంశం. వాటికి ఇతర కారణాలుకూడా వుండవచ్చుకాని, ప్రధానమైనకారణం ఇదేనని చెప్పవచ్చు. గ్రామాలలోకి చూస్తే కొద్దిపాటి పొలంవున్నవున్న హరిజనాది పేద వర్గాల వైఖరికి, భూమిలేని పేదవారి పోరటానికి ఎంతో తేడావుంది. అట్లనే పట్టణాలలో ఇల్లు వాకిలి వున్నవారికి, లేనివారికి మధ్యకూడా ఎంతో భేదం వుంది. కొద్దిపాటి ఆస్తిపాస్తులు కలిగినవారు నిర్భాగ్యంగా వ్యవహరించలేకున్నారు; ఏమీలేనివారు దేనికైనా సిద్ధమవుతున్నారు. ఈనాడు కమ్యూనిస్టులకు పేదసాదల్లో బలం వున్నదన్నా, నక్సలైట్లు నరహంతక కాండ యథేచ్ఛగా సాగిపోతున్నదన్నా ఇదే కారణం. ఈ పరిస్థితుల్లో మార్పురానిదే, దేశంలోని శాంతి భద్రతల పరిస్థితిలోకూడా పెద్దమార్పును ఆశించలేమనిపిస్తుంది. పరిస్థితుల ప్రభావం వల్లనేనేమో, వున్నభూమిని వదలుకోవడానికి మనస్కరించకున్నా, వదలక తప్పదేమోననే గుర్తింపు పెద్ద రైతులలో కలుగుతున్నది. ఆ విధంగానే, ధనవంతులలోకూడా; ధనాన్ని మితిమీరి కూడబెట్టడంకూడా పాపమనే అభిప్రాయం వారిలో కలుగుతున్నది. అందువల్ల లేనివారిస్థితిని బాగుపరచుటకు వుద్దేశించే శాసనాలను వ్యతిరేకించి లాభంలేదు; ఈ శాసనాలవల్ల వున్నవారు దరిద్రులు కాకుండా చూచుకోగలగడమే చేయదగినపని.

కలిగినవారినిదోచి, లేనివారికి పెట్టడం వల్లనే ఈ సమస్య పరిష్కరమైపోతుందా అనేప్రశ్న ఒకటుంది. కాని తమ లేమి కంటే, ఎదుటివారి కలిమి కడుపుమంట కల్గిస్తుంటుంది. అందువల్ల కలిగినవారు కొంతవదలుకొనుటకు సిద్ధంకాకతప్పదు. నక్సలైట్లనుగూర్చి ఈమధ్య ఒక మంత్రి తన అభిప్రాయం వ్యక్తంచేస్తూ, ఆశయాలకు-ఆచరణకు మధ్యనున్న అంతరమే వీరి ప్రాబల్యానికి, ఆ వుద్యమంలోకి విద్యార్థులు ఆకర్షించబడడానికి కారణమని అన్నారు. అది ఒక ముఖ్యమైనకారణమే. ఆశలు రేకెత్తించి, వాటిని నెరవేర్చకుంటే అసంతృప్తి ఆవరించుతుంది. అందువల్లనే చేయగలిగినవి చెప్పడం, చెప్పినవి చేయడం అవసరం. మన ప్రభుత్వాలు ఇక్కడే విఫలమవుతున్నవి. ఓట్లకోసం వాగ్దానాలు చేయడం, వాగ్దానాలను నెరవేర్చవలసివచ్చేసరికి అనేక ఇబ్బందులను వ్యతిరేకతలను ఎదుర్కోవలసివచ్చి, విఫలం కావడం జరుగుతుంటుంది. ఇప్పుడు అధికార కాంగ్రెస్ వాగాడంబరంకూడా ప్రజల్లో ఇంకెంతటి అసంతృప్తిని నిస్పృహను కల్గిస్తుందోననే భయసందేహాలు కలుగక పోవడంలేదు. ఆశయాలు - ఆచరణ మధ్య సమన్వయం వుండడమేకాక, చేసేదానిలో చిత్తశుద్ధి ప్రదర్శితం కావడము; పరిపాలనలో నీతి నిజాయితీలు వ్యక్తంకావడంకూడా అవసరము. లోపభూయిష్టమైన పరిపాలన, అశక్తమైన ప్రభుత్వాలుగూడా దేశాన్ని కల్లోలంచేస్తున్న, ప్రజలను ఆందోళన పరుస్తున్న కారణాల్లో ముఖ్యమైనవని గమనించడం అవసరం.

సాంఘిక న్యాయానికి తేబడుతున్న శాసనాలు సంఘకల్లోలానికి దారితీయకూడదు. భూ సంస్కరణలవల్ల భూమిలేని పేదవారికి భూమి సంక్రమింపచేయడం అవసరమే. కాని, దానివల్ల భూస్వామిస్థితి దుర్భరం కాకూడదు; వ్యవసాయరంగం అస్తవ్యస్తం కాకూడదు, వుత్పత్తి కుంటుబడకూడదు; ఒక వర్గంలోని అసంతృప్తిని పోగొట్టడానికి ఇంకోవర్గంలో అలజడిని కల్గించకూడదు. భూమివిషయం తీసుకుంటే, పరిమితుల వల్ల ఒకగ్రామంలోని భూమిలేని వారందరికీ భూమిదొరకడంకష్టం. ఆ విధంగా లేనివారికి మరోవృత్తి చూపించి సంతృప్తి పరచడం అవసరం. భూ సంస్కరణలటూ విపరీతమైనఆశలు కల్గిస్తున్నారు కాని, ఆ ఆశలను నెరవేర్చలేక, భూమి బదులు అసంతృప్తిని అవిశ్వాసాన్ని పంచిపెడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వాలు విఫలమైనాయనే చెప్పవచ్చు. చిత్తశుద్ధి లేకపోవడం, నిర్దుష్టమైన విధానం లేకపోవడమే ఇందుకు కారణం.

రేపు పట్టణ ఆస్తుల పరిమితులకు సంబంధించికూడా ఇటువంటిపరిస్థితి కలుగదని చెప్పలేము. ఇందులో ఎన్నో సమస్యలున్నాయి. పట్టణ ఆస్తులంటే ఇళ్ళు, స్థలాలు. పదివేల జనాభాగలిగిన పట్టణాలంటే పెద్ద గ్రామాలుకూడా వస్తాయి. పట్టణ ఆస్తులమీద పరిమితి విధించే వుద్దేశ్యం, ఇండ్ల స్థలాల ధరలను అదుపులో పెట్టడానికి, ఇండ్లబాడుగలు పెరగకుండా చేయడానికి, పట్టణఆస్తులు కేంద్రీకృతం కాకుండా వుంచడానికి మాత్రం అయితే బాగనేవుంటుంది. కాని దీనివల్ల ఇళ్ళులేనివారికి గృహవసతి కలుగుతుందని ఆశించడం, అటువంటి ఆశలు కల్గించడం పొరపాటుగా వుంటుంది. ప్రతిఒక్కరికి నీడ కల్గించడమనేది ప్రభుత్వ కనీసధర్మం. కాని పదుదుగా ఇండ్లస్థలాలు ఇవ్వడంతప్పితే, ఈ సమస్యా పరిష్కారానికి ప్రణాళికాబద్ధమైన కృషిలేదు. ఇటువంటి పరిమితుల శాసనాలకంటే ముందు అటువంటి ప్రయోజనకరమైన చర్యలు చేపట్టడం అవసరం.

పట్టణాలలో ఐదులక్షల విలువగలిగిన వారిని వేళ్లమీద లెక్కించవచ్చు. పెద్ద పెద్ద నగరాలలో ఒక్కో భవనమే పాతిక యాభైవేలుచేసేవి వుండవచ్చు. పరిమితి విధింపు వర్తించబోయేది కొద్దిమందికే వుండబోతుంది. పట్టణాలలోని ఇళ్ళ, నగరాలలోని భవనాల ఇంటిసమస్యను తీర్చేవిగా వుంటాయి. ఎంతోమందికి అద్దెకే అయినా, గృహవసతిని కల్గిస్తుంటాయి. ప్రయివేటు వ్యక్తుల ఇండ్లే లేకుంటే, పట్టణాలలో ప్రజలు నానా అగచాట్లు పడవలసివస్తుంది; చెట్లక్రింద కాపురాలు చేయవలసివస్తుంది: ప్రభుత్వం తానుగా గృహవసతి చూపలేకపోతున్నది. ఇటువంటి పరిమితుల విధింపువల్ల వున్నవసతినికూడా లేకుండా చేయడమే అవుతుందేమోననిపిస్తుంది. ఇప్పుడు డబ్బుపెట్టి కొనగలిగినవాడికి నాలుగు అంకణాలు చోటైనా దొరుకుతున్నది; రేపు ఆ అవకాశంకూడా లేకుండాపోతుందేమోనని పిస్తుంది. పరిమితుల విధింపువల్ల కలిగేఫలితం, పన్నులమూలంగా, ఇతరవిధాల సాధించేవీలులేదా అనే సందేహం కలుగుతుంది.

ఏమైనా ఇటువంటి శాసనాలు తొందరపడి చేసేదానికంటే; మంచిచెడ్డలు లాభనష్టాలు, సాధకబాధకాలు కూలంకషంగా చర్చించి ఆలోచించి, సముచితమైన నిర్ణయానికి వచ్చి, ఆ నిర్ణయాన్ని గట్టిగా అమలుజరపడం మంచిది. అమలుజరపలేని శాసనాలు దేశానికి ప్రజలకు అపకారాలని మా అభిప్రాయం.

ఈ వారం విశేషాలు

నక్సలైట్ వార్తలు

నక్సలైట్ల చెడుదారావు అన్నిచోట్లకు వ్యాపించిందా అనిపిస్తున్నది. మాంఘిర్ (బీహార్) లో నారాయణప్రసాద్ అగర్వాల్ అనే పెద్దభూస్వామి, సోషల్ వర్కర్ నక్సలైట్లచే మొన్న హత్య గావించబడ్డారు. మళ్ళీ శ్రీకాకుళంజిల్లాలో ఫాక గ్రామ సర్పంచిని, ఆయన తండ్రిని నక్సలైట్లు హత్యచేసారు.

పశ్చిమబెంగాల్ ప్రముఖ నక్సలైట్ నాయకుడైన చారు మజుందార్ పోలీసుకు చిక్కాడని అమధ్య నొకవార్త వినబడింది. ఇప్పుడు మళ్ళీ ఆయన అసలైన చారు మజుందార్ కాడని, మజుందార్‌ను పోలినవాడ బందోపధ్యాయ అని అంటున్నారు. ఇంతకూ ఆయన మజుందారా? బందోపధ్యాయా?

గతవారం దక్షిణ బీహార్ చైబాసా సమీపంలోని కురయాం అడవుల్లో పోలీసుకు పట్టుబడిన మూడుడజన్లమంది నక్సలైట్లలో మెరీకాత్లిన్‌టైలర్ అనే 26 ఏళ్ళ బ్రిటిష్ యువతికూడావుంది. అమరేందుసేన్ అనే బెంగాలీ యువకుణ్ణి తాను ప్రేమించినట్లు, అతణ్ణి పెండ్లి చేసుకొనేందుకు తాను చైబాసాకు వచ్చినట్లు, అతని మూలంగానే తాను నక్సలైట్ వుద్యమంవైపు ఆకర్షితురాలైనట్లు చెప్పింది. ఈ ముఠాలోని కొందరికి కలకత్తా బ్యాంకు దోపిడిలో ప్రత్యక్ష సంబంధం వున్నట్లు పోలీసుకు కొన్ని గట్టి దాఖలాలు దొరికాయట.

ఆ మధ్య కేరళ పోలీస్‌స్టేషన్లపై సాయుధదాడి జరిపిన నక్సలైట్ నాయకురాలు కుమారి అజిత (కునిక్కల్ నారాయణ కుమార్తె) కోజికోడ్ జైలులో తన పురుష సహచరులతో కలిసి మావో సాహిత్యం చదివి చర్చించుకోడానికై అనుమతించవల్సిందిగా కోరుతూ జైలులో నిరాహారదీక్ష ప్రారంభించిందట. ఆమెకు తోడుగా ఆమె తండ్రికూడా నిరాహారదీక్ష చేస్తున్నారట.

పశ్చిమబెంగాల్‌లో నక్సలైట్ వుద్యమాన్ని అణిచి వేయడానికిగాను ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని తిరిగి ప్రవేశ పెట్టాలనే హోమ్‌శాఖ ప్రతిపాదనను కేంద్ర మంత్రివర్గం ఇంతకాలానికి ఆమోదించింది! ఈ బిల్లును చట్టంగా చేసేముందు బెంగాల్‌కు చెందిన పార్లమెంటు సభ్యుల సమాలోచనసంఘం పరిశీలనకు ప్రభుత్వం నివేదిస్తుందట. వాళ్లవైపునుండి ప్రతిఘటన రాకుండా వుంటుందా? వస్తే అప్పుడు ఏం చేయాల్సివుంటుందో?

ఎక్స్‌పో చలో!

దానుంది వరస. జపాన్‌లో జరుగుతున్న ప్రపంచపారిశ్రామిక ప్రదర్శన ఎక్స్‌పో-70 చూచిరావడానికిగాను ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ సింగ్‌దేవ్ నాయకత్వాన మంత్రులు-శాసనసభ్యులు మొత్తం 20 మందితో కూడినబృందం బయలుదేరబోతున్నదట. ఇంతకంటే ఘోరం వుందా అని ప్రతిపక్షీయులు ఆగం చేస్తున్నారు. క్షామంతో బాధపడుతున్న ప్రజలకు సరిగా నిధులు కేటాయించలేని ప్రభుత్వం ఇట్లాంటి వినోదయాత్రలకు దుబారా చేయడం సబబేనా అని గొడవ చేస్తున్నారు.

ఈ బృందంలో సభ్యుడుగా రావల్సిందిగా కమ్యూనిస్టు శాసనసభ్యుడిని ముఖ్య

—కొరవ 7 వ పేజీలో

జనవాణి

జాతీయజండా, గీతం

మన జాతీయజండా గూర్చి జాతీయగీతంగూర్చి మూడోతరగతి పాఠాల్లో చదువుకుంటాంతప్ప రానురాను మనజాతి జనుల్లో జాతీయతాస్పృహ లేకుండా పోతున్నది. జాతీయజండాను ఎవరూ తగలబెట్టకూడదని, మాసిపోయిన స్థితిలో కాని, చిరిగిపోయిన స్థితిలోకాని ప్రదర్శించకూడదని చిన్నప్పుడు పాఠాల్లో చదువుకుంటాంతప్ప నిత్యజీవితంలో అందుకు పూర్తి విరుద్ధంగా జరుగుతున్నది.

నెల్లూరు కలెక్టరు కార్యాలయంపైన ఎగురవేసే జండా రంగులంతా మాసిపోయి అశోకచక్రంకూడా కనిపించకుండా ఏదో గుడ్డపేలిక లాగా దర్శనమిస్తున్నది. జాతీయజండాకు మన అధికారులిస్తున్న గౌరవం ఇదన్నమాట. దీన్ని ఎంతమంది గమనిస్తున్నారోగదా!

ఇక జాతీయగీతం- దైనా చందయాత్ర మాలంగా కథకు మనం దీన్ని బలవంతపు మాటస్నానంలాగా సినిమాహాళ్ళలో విన వల్సి వస్తున్నది. అక్కడకూడా సినిమా అయిపోయిన్నంతసేపూ ఫ్యాన్లువేసిపెట్టే ముఖద్వారాలు తెరిచిన 'సమాప్తి' మాపి జాతీయగీతం విన్పించకముందే ఫ్యాన్లు ఆపేస్తున్నారు. ఏదో గౌరవంగా నిలబడ అనుకున్నవారుకూడా ఉక్కకు తట్టుకోలేక బయటపడి పోతున్నారు. ఎందుకో ఈ వసుల్నాతి రూలు యింకా! అయినా మన ప్రభుత్వం జనంలో జాతీయతను నూరి పోసేది ఇట్లనేనా!

నెల్లూరు. —ఒక పౌరుడు.

మళ్లీ సిరిమావో!

ఇక స్త్రీ అబల అని ఎవరనగలరు? నిఘంటువు మార్చండి; స్త్రీ సబల అని దిద్దండి!

ప్రపంచ వీరనారీమణులంతా వికసించండి! ఇక మీదే రాజ్యం! సింహళంలో రెండవసారి ఒక గృహిణి ప్రధాని కాగలిగినది. ధైర్యసాహసాలను ప్రదర్శించింది, రాజకీయరంగాన నిల్చి, శత్రువు గోల్వేలను మొఖాన్ని వీగదించి, భర్త అధిష్ఠించిన ప్రథమస్థానాన్ని తాను పొందినది (కీ. శే. బండారునాయకే ధర్మపత్ని). ఆ తర్వాత ఎన్నికలలో పరాజయం పొందినా, ఓపికతో పోరుసల్పుతూ, మళ్ళీ ఎన్నికలలో దెబ్బగొట్టి గెల్చి ప్రథమస్థానాన్ని మళ్లీ పొందినది. సిరిమావో పెద్ద సంపన్న కుటుంబానికి చెందినా, మధ్య తరగతిలో జన్మించిన విద్యాధికుణ్ణి వరించి, తరించింది.



శ్రీమతి సిరిమావో

కొంచెం ధైర్యంవుంటే, అనేక దేశాలలో ఇట్టి ఇల్లాండ్ర ప్రభుత్వాలను నడిపించే పదవుల నలంకరించగలరు. సంపన్న దేశాలలోకంటె, అంత సంపన్నంగాని దేశాలలోనే స్త్రీలు సాంఘిక, రాజకీయ జీవనంలో ప్రముఖపాత్ర వహించడం జరుగుతున్నది– కార్మిక విప్లవం రష్యాలో వచ్చినట్లు!

పరిశ్రమలు వృద్ధిచెందిన దేశంలో కార్మికశక్తి పెరిగి పెద్దదై విప్లవోన్ముఖం కావలసివుండెను. కాని పాశ్చాత్యసీమలలో 'లాటీ'ని కార్మికులు వంచుకుని కాలక్షేపం చేశారు. ఇతర సీమలలో కార్మికశక్తి అంతగా వృద్ధికాలేదు; విప్లవానికి తగిన పరిస్థితి ముదరలేదు. కాని రష్యాలో పరిశ్రమలు పెద్దవిలేకున్నా, కార్మికులసంఖ్య తక్కువైనా, పరిస్థితి ఇతరత్రా విప్లవానికనుకూలంగా కుదిరింది గనక, నిశ్చల సంకల్పంగల విప్లవకారుల పక్షం ఒకటి ఆ కొద్దిపాటి కార్మికశక్తితో ప్రభుత్వాన్ని కూలద్రోసి, కార్మిక విప్లవం జయించినట్లు ప్రకటించింది.

అదే విధంగా మహిళా ఉద్యమాలు సంపన్న దేశాలలో ఎంతో బ్రహ్మాండంగా వర్ధిల్లవలసిందిపోయి, పేదవారి సీమలలో చెలరేగే ఆందోళనలోనుంచి స్త్రీ జనాభ్యుదయ ప్రయత్నాలు ఎన్నో జరిగినవి. మనకు రెండుసార్లు అత్యున్నత స్థాయికి చెందిన మహిళామణులు, విదుషీమణులు ఒక తత్త్వవేత్త, ఒక కవయిత్రి కాంగ్రెస్ మహాసంస్థకు అధ్యక్షులైనారు. ఉభయులు కీర్తిశేషులు (అనీబిసెంట్, సరోజినీదేవి).

విప్లవకాలంలో పూరించిన నౌజవాన్ భారత సభకు కమలా నెహ్రూ నాయకత్వం వహించింది. ఆమె పుత్రిక నేడు మన ప్రధాని. ఆమెను మించిన వీరనారీమణులు ఆమెను విరోధిస్తూ ప్రతిపక్షంలో వున్నారు– పేర్లు చెప్పవలెనా?

ఇక స్త్రీ అబల అని ఎవరనగలరు? నిఘంటువు మార్చండి. స్త్రీ అంటే సబల అని దిద్దండి.

ఇంతకూ ఈసారి సిరిమావో లంక సమసమాజపార్టీ, కమ్యూనిస్టుపార్టీలతో కల్సి ప్రభుత్వం చేయక తప్పదు. ఎన్నికలలో మునుపటికంటె ఎక్కువ స్థానాలను సమసమాజీయులు గెల్చుకున్నారు. కమ్యూనిస్టులు కూడా మరికొన్ని స్థానాలు పొందినారు. ఇప్పటి సింహళ పార్లమెంటులో 18 మంది సమ సమాజీయులు, ఆర్గురు కమ్యూనిస్టులు వున్నారు.

సమసమాజీయులెవరో ఎరుగుదురా?



కోటసమితి వంజివాకలో ఆయుర్వేద ఆస్పత్రికి మంత్రిణి రోదామిస్త్రీ ఇటీవల ప్రారంభోత్సవం చేసింది. సమితిరాజా నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ మాపిరి రామరాఘవరెడ్డిగారలుకూడా చిత్రంలో కలరు.



పరిశ్రమల మంత్రి శ్రీ జి. సి. వెంకన్న ఇటీవల గూడూరులోని వస్త్రగానం ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు–ఎడమనుండి కుడికి వరసగా: వి. కళ్యాణయ్య, నెల్లూరు వెంకటకృష్ణారెడ్డి, సి. వి. కృష్ణయ్య, ఎం. వి. రమణరావు, వి. రామకృష్ణరావు, గూడూరు స్టేట్‌బ్యాంకు ఏజంటు కె. గోవిందరా

రష్యాలో విప్లవాన్ని లెనిన్‌తోపాటు నడిపిన ట్రాట్స్కీని స్టాలిన్ హయాంలో తరిమివేయగా, ఆ ట్రాట్స్కీ స్థాపించిన నాల్గవ అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీకి చెందినవారు సమసమాజీయులు. అమెరికాలో, లాటిన్ అమెరికాలో, సింహళంలో, మలయాలో చాలకాలంగా వీరి ప్రభావం హెచ్చుగా వుంటున్నది. సింహళంలో వీరి ప్రతిభ చాలకాలంగా వెలుగుతున్నది.

మన అంటోనిపిళ్లె (లేబర్‌లీడర్-చెన్నపురి), హెక్టర్ అభయవర్ధన్ (సోషలిస్టు పార్టీ, ఇప్పుడు తిరిగి సింహళం చేరాడు) ఆ కోవకు చెందినవారే. ట్రాట్స్కీ మహామనిషి. అతడి అనుయాయులెక్కడున్నా ప్రతిభావంతులు, కాని వ్యవహారజ్ఞాల విప్లవకారులు.

వారి దృష్టిలో కమ్యూనిస్టులు దిగజారిన విప్లవకారులు. అందుకని, వారిని వితండవాదులుగా కమ్యూనిస్టులు చిత్రిస్తారు. స్టాలిన్ – ట్రాట్స్కీ పోరు వీరి దాయాదిపోరుగా పరిణమించింది.

ఇప్పుడు వీరు రాజకీయమైన అస్పృశ్యతను ఒండొరులపట్ల వీడి, కలిసికట్టుగా కొంతవరకు నిల్చి, సిరిమావోను గట్టెక్కిస్తారా లేక వీరి తగాదాలు తీర్చలేక ప్రధాని విసిగి వేసారి ఇద్దరికీ దండంపెట్టి పంపిస్తుందా? చూదాం ఏమవుతుందో!

సిరిమావో తన ఎన్నికల ప్రణాళికలో చెప్పినవన్నీ అమలుజరిపి నెగ్గితే, ఇందిరాగాంధికి ఎక్కడలేని ప్రోత్సాహం వస్తుంది.

లోకవృత్తం

ఐతే అప్పటికిమె ప్రభుత్వం వుంటుందో, లేదో? ఎందుకంటె ఇండికేట్ పొత్తులో వున్న రైటిస్టు కమ్యూనిస్టులు ఒక రెట్టిస్టు ధోరణిలో నడిచే ప్రజాస్వామ్యాన్ని లేవదీసి, పడిపోయే ఇందిరాగాంధి ప్రభుత్వస్థానంలో రాగల ప్రభుత్వానికి ప్రాతిపదిక వేస్తున్నారు. డాంగే స్పష్టంగా ఆ విధంగా ప్రకటించాడు.

తేయాకు, రబ్బరు, కొబ్బరికాయ పంటల పెత్తనంచేసే విదేశీ ఏజన్సీలను

—కొరవ 10 వ పేజీలో

ప్రతిపార్టీలో తిరుగుబాటు రావలెను

రెండు కాంగ్రెసులు, రెండు సో–పార్టీలు, రెండు క–పార్టీలు ఏకంగావడం కంటే తమకు చుక్కెదురు పార్టీలతోనే కలియడం సులభమనిపిస్తున్నది!

మన రాజకీయాలు దినదినమూ మరీ విచిత్రంగా తయారవుతున్నవి. మనదేశంలోని పార్టీలన్నింటిలోకి విశిష్టమైనది స్వతంత్ర పార్టీ. మిగిలిన పార్టీలన్నీ ఆర్థికరంగంలో సోషలిస్టువిధానాలను ఆమోదించేవే. సోషలిస్టు పద్ధతివల్ల దేశంయొక్క ఆర్థికాభివృద్ధికి దెబ్బతగులుతుంది గనక ఆ విధానాన్ని విసర్జించి కాపిటలిజంద్వారా ఆర్థిక స్తోమతను సౌభాగ్యాన్ని పెంచుకోవడం ఉత్తమమని రాజాజీ వాదించాడు. వాడుకదారులు అనగా వస్తువులను వాడుకునేవారు ప్రభువులు గనక వారి ప్రభుత్వానికి అవకాశం కల్పించే పోటీపెట్టుబడి – వాణిజ్యం ఆదర్శపూర్వకమైన పద్ధతి అని మసాని పల్కినాడు.

ఆచార్య రంగ అప్పుడప్పుడు గాంధేయ సోషలిజం అని అంటూవుంటాడు. బ్రిటిష్ లేబర్‌పార్టీ సోషలిజం అవలంబనీయమని కూపర్ (పార్టీ కార్యదర్శులలో ఒకరు) అంటున్నాడు.

సోషలిజంపట్ల గాంధీజీ దృక్పథాన్నిగాని, బ్రిటిష్ లేబర్‌పార్టీ దృక్పథాన్నిగాని ఆమోదించేవారు కాపిటలిజమును, పోటీ పెట్టుబడి–వాణిజ్యాలను సమర్థించలేరు.

ఈ సమస్య ఆ పార్టీలో తేలిపోవలెను. వర్కర్లను వాటాదార్లుగా చేయవలసిందని పార్శ్వవాదులకు రాజాజీ హితబోధ చేశాడు. అది గాంధేయ సోషలిజమని వ్యాఖ్యానించగలరా?

ఇదంతా ఇట్లావుండగా, ఏ నెహ్రూ అవలంబించే విధానాలు దేశానికి హానికరంగా పరిణమిస్తున్నవని స్వతంత్రపార్టీ గగ్గోలుపెట్టిందో, అటువంటి విధానాలను ఇంకా ఎక్కువగా అవలంబించే ఏ నెహ్రూ విద్ధ విధానాలు దేశానికి మరింత హానికరమని స్వతంత్రపార్టీ కేకలువేసిందో, ఏ ఇండికేట్ ప్రభుత్వాన్ని పడగొట్టడమే విశ్వసించేదిలేదని స్వతంత్ర పార్టీ శపథం చేసిందో, అటువంటి ఇండికేట్‌తో స్వతంత్రపార్టీ కార్యదర్శి కూపర్ రాజీకి సిద్ధమవుతున్నాడు.

వారం వారం

ఎందుకో? కమ్యూనిస్టులవంటి అప్రజాస్వామిక శక్తులతో ఇండికేట్ తనపొత్తును వదులుకుంటే, స్వతంత్రపార్టీ ఇండికేట్‌తో సర్దుబాట్లు చేసుకుంటుందట.

కమ్యూనిస్టులతో, మార్క్సిస్టులతో సహవాసం వదిలిస్తే ఇండికేట్ అవలంబించే సోషలిస్టునబడే పద్ధతులు సమ్మతమవుతాయా? కావు.

కాకున్నా, 1972 లో పెద్దినాసన్నిఖితం రావలెనంటే, అయిదేండ్లవరకు పార్టీలన్నీ తమ ఆదర్శవాదాలను కట్టిపెట్టి దేశకాల పరిస్థితుల కనుగుణమైన విధంగా సంచరించక తప్పదు– ఇదీ కూపర్ సూచించే పరిష్కారమార్గం.

కోరి నిర్మించిన 'కన్సర్వేటివ్‌పార్టీ ఆఫ్ ఇండియా' తో సహా సోషలిస్టు పార్టీలు, సాంస్కృతికపార్టీలు అన్నీ రద్దయిపోవలెనన్నమాట. ఆ తర్వాత?

వర్గరహిత సమాజం రాకున్నా పార్టీరహిత కల్లోలపుసమాజం తప్పకవస్తుంది.

తప్పెవరిది? పార్టీలదా? ఆదర్శవాదాలదా?

కాదు. మూర్ఖులైనవారు లేదా హ్రస్వదృష్టియులు లేదా స్వార్థచింతయులు పార్టీలలోచేరి, ఆదర్శవాదాలను చెడగొట్టి ప్రజలకు పీకత్వాన్ని కల్పించారు.

ప్రతిపార్టీలో తిరుగుబాటు రావలెను. అందులోని అవివేకులను, వితండవాదులను దించివేసే ఉద్యమం రావలెను.

రాజకీయమంటె ఏమిటా? నిప్పుతో చెలగాటం! కూపర్ మహాశయా, ఇప్పుడు సికూ, నీవు నీ పార్టీనుంచి వెలుపలికి నెట్టివేసిన సి. సి. దేశాయ్ మహాశయునికి ఏమిటిలేదా? ఉభయులు ఇండికేట్‌పొత్తుకై ఆరాటపడుతున్నారు. ఇది ఒక రాజకీయమేనా?

* * *

పైని మేము సూచించిన తిరుగుబాటు వంటిది అత్యల్పంగా ఇండికేట్‌లో ఐయులు

—కొరవ 8 వ పేజీలో

8, 9, 10 తరగతి తప్పిన విద్యార్థులకు మంచిఅవకాశం

ఆంధ్రా మెట్రిక్ మార్చి 1971

ఆంధ్రా మెట్రిక్ పరీక్ష పాసచేయించుటలో 18 సంవత్సరముల అనుభవముగాంచిన విజయవంతమైన

రామకృష్ణా ట్యుటోరియల్ కాలేజి

ఒంగోలు స్థాపితము: 1952

జూన్ 6 నుండి క్లాసులు ప్రారంభం. (బాలికలకు ప్రత్యేకశాఖ)

ప్రిన్సిపాల్:- కె. వి. నరసింహారావు M. A., LL. B.

గమనిక:– మార్చి మెట్రిక్ క్లాసుకు సైన్సుగ్రూపులు – ఆర్ట్సు గ్రూపులు కలవు. ప్రిన్సిపాల్‌గారు కాలేజీలోనే కాపురముండి పూర్తి పర్యవేక్షణ జరుపుచున్నారు – హాస్టల్ వసతికలదు. ఉత్తమోత్తమ అత్యుత్తమ క్రమశిక్షణ.

వ్యవసాయ విప్లవము- చర్చామండలులు



'ఆకుపచ్చ విప్లవం' ఇంత దిగ్విజయంగా సాగుతూంది అంటే అందుకు మేలు వంగడాలు, మేలు పద్ధతులు, మేలు యంత్రాలు, ఎరువులు, క్రిమినంహారక మందులు వినియోగించడం- ఇవే కారణాలు. అయితే వీటితో పాటు మన రైతుల యొక్క పరిశ్రమ, ఉత్సాహం, వివేకమూ పెద్దకారణాలు. మన రైతులకు ఈ మేలుపద్ధతులను గురించి వివరంగా చెపితే, వారు మరింత ఉత్సాహంతో ఈ పద్ధతులను అనుసరించి 'హరిత విప్లవాన్ని' మరింత దిగ్విజయంగా సాగించే అవకాశం వుంది.

ఈ వుద్దేశంతోనే దేశంలోని అనేక



వేదిక పర్యవేక్షకుడు పాలంలో ప్రత్యక్ష శిక్షణకూడా

గ్రామసేవక్ శిక్షణా కేంద్రాలలో మేలు వంగడాలను గురించి, మేలు పద్ధతులను గురించి రైతులకు వివరంగా బోధిస్తున్నారు. ఈ శిక్షణలో సరికొత్త బోధనావద్ధతులను అవలంబిస్తున్నారు. వీటిలో ముఖ్యమైనవి "చర్చామండలులు".

ఒక్నోలోని టక్షీ-కా-తలాబ్ లో గల విస్తరణ శిక్షణా కేంద్రంవారు, హెచ్చు దిగుబడుల కార్యక్రమం జరుగుతున్న చుట్టుప్రక్కల ప్రాంతాలలో చర్చామండలులను ఏర్పరిచారు. ఇలాంటివి ఐదు మండలులు వున్నాయి. ప్రస్తుతం వీటిలో 206 మంది రైతులు సభ్యులున్నారు.

ప్రతి చర్చామండలిలో హెచ్చు దిగుబడి వంగడాలను సాగుచేసేటటువంటి 20 మంది రైతుసభ్యులు వుంటారు. వారిలో కొద్దిగా చదువుకున్నట్టి అభ్యుదయ రైతును కార్యకర్తగా నియమిస్తారు. శిక్షణ పొందుతున్న రైతులు ఆకాశవాణి ప్రసారంచేసే వ్యవసాయ కార్యక్రమాలను వినడానికని ఒక ట్రాన్సిస్టర్ రేడియో సెట్‌ను (సగం ధరకు) ఇస్తారు.

శ్రీ ఓంప్రకాష్ గుప్త

చర్చామండలి సభ్యులు ఆకాశవాణి ప్రసారంచేసే వ్యవసాయ కార్యక్రమాలను వింటారు. ఆ కార్యక్రమాలలో మండలం చర్చలనుకూడా ప్రసారం చేస్తూంటారు. ప్రతి సమావేశంలోనూ హెచ్చుదిగుబడి వంగడాలను సాగుచేసే ప్రతి సభ్యుడు తన అనుభవాన్ని, తను ఎదుర్కొంటున్న సమస్యలనూ వివరిస్తాడు. వాటిమీద తర్జనభర్జనలు జరుగుతాయి.

ఆకాశవాణి ప్రసారం చేసిన విషయంలో వివరాలు సందేహంవస్తే, చర్చామండలిలోనే దానికి సమాధానం ఇస్తారు. లేకపోతే శిక్షణ కేంద్రంవారిని అడిగి తెలుసుకుంటారు. ఇటువంటి విషయాలలో నిపుణుల సాయంకూడా తీసుకుంటారు.

ఉత్తర ప్రత్యుత్తరాల ఖర్చు నిమిత్తం ప్రతి కార్యకర్తకు నెలకు రెండు రూపాయలు ఇస్తారు. శిక్షణ కేంద్రంలోగల నిపుణుల బృందం ఈ క్షేత్రాలను పర్యటించి, అక్కడ చర్చామండలుల సమావేశాలలో పాల్గొని, వాటి కార్యకర్తలతోను, సభ్యులతోను సంప్రదించి వారి సమస్యలను పరిష్కరిస్తుంది.


మండలి సమావేశాలలో ప్రతిసభ్యుడూ తప్పనిసరిగా పాల్గొనేలా చూస్తారు. ప్రతి సభ్యుడు మాట్లాడే అవకాశం ఇస్తారు. ఈసమావేశాలకు ఒక్కొక్కసారి ఒక్కొక్క సభ్యురాలిచొప్పున అధ్యక్షత వహిస్తారు. ఇట్లా ప్రతిసభ్యుడూ సభా కార్యకలాపాలలో పాల్గొనే అవకాశం కల్పిస్తుంది.

కార్యకర్తలకు శిక్షణాకేంద్రంలో మరి రోజులపాటు శిక్షణ నిస్తారు. వారికిపైరులు, ఎరువులు, ఉద్యానవని, పైరురక్షణ, వ్యవసాయ యంత్రాలు, పశువుల పెంపకం అదిగాగలవివిధాంశాల గురించి వ్యావహారిక శిక్షణ, సైద్ధాంతిక శిక్షణకూడా ఇస్తారు. చర్చామండలుల అవసరం, వాటియొక్క,

—కాలమ 10 చ చేయండి


జిఎస్ఎఫ్‌సి యూరియా వ్యవసాయదారులకు ఎందుకు ప్రియమైనది? దానిలోవున్న విశేషముల వలన...

అన్నిటికన్నా తాజాదనము



ఎందుకంటే జి.ఎన్.ఎఫ్.సి వారి ఫ్యాక్టరీనుంచి తాజాయైన, తేమలేని యూరియా బాగా ఆలోచించి ఏర్పాటు చేయబడిన వితరణ పద్ధతుల ద్వారా ఎంతో త్వరగా మీకు అందజేయబడుతుంది.

అన్నిటికన్నా ఎక్కువ



ఎందుకంటే, పూత లేకుండా జిఎస్ఎఫ్‌సి యూరియా నిశ్చయంగా 46.2% నత్రజని కలిగివుంటుంది.

అన్నిటికన్నా లాభదాయకము



ఎందుకంటే జిఎస్ఎఫ్‌సి యూరియా నత్రజనితో కూడిన ఫెర్టిలైజర్లలో, అధిక ఉత్పాదన కోసం అన్నిటికన్నా శ్రేష్ఠమైనదై, పొదుపుతనాన్నిచ్చే ఫెర్టిలైజర్.



మీ ఫెర్టిలైజర్ల ఆవశ్యకతల కోసం
వీరికి వ్రాయండి లేక వీరితో సంప్రదించండి
రాలీస్ ఇండియా లిమిటెడ్

జనరల్ మేనేజర్ (కామర్స్)
గుజరాత్ స్టేట్ ఫెర్టిలైజర్స్ కంపెనీ లిమిటెడ్
ఫెర్టిలైజర్ నగర్, జిల్లా : బరోడా.



వ్యవసాయదారులకు ప్రియమైన ఫ్యాక్టరీనుండి వెలువడిన తాజాదనములో వుండే జిఎస్ఎఫ్‌సి వారి 'నమృద్ధ్' యూరియా 'సాగ్రామ్' డిఎపి మరియు ఎమోనియం సల్ఫేట్‌ను మాత్రమే వాడండి.

EC/69/AP/Tel



గూడూరులో "జయ" 4 పుట్లు పండింది!

ఐ. ఆర్. 8 ను కొనే ఫుడ్‌కార్పొరేషన్‌వాళ్లు 'జయ' ఎందుకు కొనరు?

గూడూరువాసి శ్రీ వేపేటి వెంకట రమణయ్యకు 'జయ' ఎకరాకు 3160 కిలోలు పండిందని, గూడూరునమితివ్యవ సాయ విస్తరణాధికారి శ్రీ కేసూరు నారసింహారెడ్డి తెలియజెస్తున్నాడు. ఎకరాకు 3160 కిలోలంటే, మనవారు 8 పుట్ల 13 మానులన్నమాట. శ్రీయుతులు మాగుంట రంగారెడ్డి, మకుటాలు నరసారెడ్డి, బొమ్మిరెడ్డి రమణారెడ్డిగారల సమక్షంలో నారి పిడి జరుపబడిందట.

ఈ ఫలితం మందిదే. కాని మొట్టమొదట్లో ఇది సామాన్యమైన ఫలితంగా వున్నట్లుంది. ఐ. ఆర్. 8 ఎకరాకు 4 పుట్లు పండుతున్నది. రాపూరు చెరువుకింద 600 ఎకరాలు వేస్తే సరాసరి నాలుగుపుట్లు అయిందని వ్యవసాయాధికారులు చెప్తున్నారు. అవి మరీతుపుట్లుకాని నాలుగుకాని ఎక్కువపండిందామనేతృప్తితప్పితే, రైతుకు మిగిలేదేముంది? ఖర్చుకుఖర్చు, శ్రమకుశ్రమ వది పం'ంది, అమ్ముకోవాలంటే దిక్కు లేదు. ఒకరైతు అన్నట్లు, పండించడం కంటే అమ్ముకోవడమే కష్టంగావుంది. ధరలేదు; పోని ఎంతకైనా లెగనమ్ముకుందామంటే, కొనేనాధుడులేడు. ఫుడ్‌కార్పొరేషన్ ఒకటుంది; కాసి అది సంతవరకు రైతుకు ఏ మాత్రం వుపకరించడంలేదు. పిల్లి ధాన్యంకూడా కొంటామంటున్నారు; కాని పిల్ల రూల్సుగీల్సు రైతుకు తెలికైనవి కావు. తన ఇంటికి వ్యాపారస్తుడొచ్చి, తన వ్యవసాయాభివృద్ధికి ఎంతో అవసరమైన ఎరువులు, పురుగుమందులు, ఇనుప సామానులు, ఇంటికి కావలసిన సరుకులు, బట్టలు, ఇంకా ఏవేవో కొనమని ఎంతో ప్రాధేయపడి, ఎన్నో ఆశలు కల్పించి, ఎన్నో ఆశలతో ఎదురుచూస్తూ వుంటే, ఆ వ్యాపారస్తుడు ఎంతో నిర్దయగా, నిర్దాక్షిణ్యంగా, నిర్లక్ష్యంగా, నిర్లిప్తంగా, నిర్మమకారంగా, నిర్మోహమాటంగా, నిర్మొహమాటంగా, నిర్మొహంగా, నిర్మొహంగా, నిర్మొహ

నెల్లూరు కబుర్లు

విమర్శకుడు

★ వీటికి గిట్టు వచ్చాయి. ఒకటి రెండు జల్లులు వచ్చి, వాతావరణం చల్లబడింది. తీవ్రంగా వచ్చిన రోహిణీకార్తె వేడి తగ్గుముఖంపట్టింది. ఈ రోజు నీటి మట్టాలివి: కనిగిరి రిజర్వాయరు 16 అ., సర్వేపల్లి 4.0 అ., నెల్లూరుచెరువు 10.6 అ. ఏటిపిక్కతో ఈ చెరువులన్నీ నింపబడుతున్నవి.

★ కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డిగారు ఈ వారంలో నెల్లూరు వచ్చి రెండురోజులపాటు వుండినారు. వారితోబాటు కేంద్ర లఘుపరిశ్రమల డెవలప్‌మెంటు కమీషనర్ శ్రీ కె. ఎల్. నంజప్ప వగైరా వున్నతాధికార్లు కూడా వచ్చారు. నెల్లూరు పారిశ్రామికుల సభ జరిగింది. స్టెయిన్‌లెస్ స్టీల్ చర్చలు జరిగాయి. వివరాలు మరువారం.

★ ఈ వారంలో మరో 7 పంచాయతీలకు హైకోర్టు స్టే ఇచ్చింది: వరిగొండ, చింతత్తూరు, పిండూరు, సుగ్గుపల్లి, తనయలి, వెంగలపన్నూరు, అరవపాలెం. వీటితో మొత్తం 32 పంచాయతీలకు స్టేలు వచ్చాయి. మొదటిబ్యాచ్ పంచాయతీ ఎన్నికలు 7 తేది కావలి, రాపూరు సమితులలో ప్రారంభం కాబోతున్నాయి.

★ శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారు దానధర్మాలు గుప్తంగా చేస్తున్నట్లుంది. కస్తూరిబా ఆస్పత్రిలో ఇంకుబేటర్ నెలకొల్పుటకు, రోటరీక్లబ్బుద్వారా, 8 వేలు విరాళమిచ్చారు. నెలమాసాల్లో బలహీనంగావున్న బిడ్డలను ఈ ఇంకుబేటర్‌లో వుంచితే కోలుకుంటారట. పేదవారికి వుపయోగకరమనే వుద్దేశ్యంతో ఆర్. ఎల్. రెడ్డిగారు ఈ విరాళాన్ని దానికి వుద్దేశించారు. లక్ష్మీనరసారెడ్డిగారు ఈ ఆస్పత్రిలో ఒక వార్డుకూడా నిర్మించి ఇచ్చారు.

★ విందులు: శ్రీ ఆనం సంజీవరెడ్డికి, శ్రీ వేణుంబాక విజయరాఘవరెడ్డిగారు తాళ్ళపూడిలో విందుచేశారు. మంత్రి అయినందుకు ఆలశ్యంగా జరిగిన విందు ఇది.

కేంద్ర మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డికి శ్రీ మోపూరు రామరెడ్డి నెల్లూరులో చిన్న విందుచేశారు. స్నేహితధర్మంగా జరిగిన విందు ఇది.

★ పాటూరువాసులు చిట్టం వెంకయ్య, హౌస్కం వెంకటసుబ్బయ్య; కోవూరువాసులు ఆర్. బుజ్జయ్య, గిద్దలూరు గిరికుమార్‌లను పోలీస్ అరెస్టు చేసింది. వీళ్ళందరూ నగ్సలైట్ వర్కర్లట. బాంబులు తయారైంది ఈ బుజ్జయ్య ఇంట్లోనేనట.

★ మన డాక్టరు సింహాలు, అంకులయన్స్ క్లబ్బియులు, ఈశ్వరయ్య, ఎ.వి.ఎస్. రామమూర్తి, సి. ఆర్. రెడ్డి (గూడూరు) గారలు ఐదువారాలు విదేశీ పర్యటనకు బయలుదేరుతున్నారట.

Panchayat Samithi, Buchireddipalem

TENDER NOTICE

Sealed tenders are invited from the Social Welfare Contractors of Nellore district for the supply of first quality Rice and Groceries etc. to 30 boarders of the Government Girls Hostel, Sangam. The tenders should reach the undersigned not later than 18-6-1970. Intending tenders should remit an earnest money deposit of Rs. 100-00 Into Buchireddypalem Sub-Treasury to the head of account "Buchireddipalem Panchayat Samithi funds', and enclose the chalan to the tender. The tender should be sent in a sealed cover superscribed as "Tender for the supply of Rice and groceries etc. for the Government Girls Hostel, Sangam". The tender forms can be had from Samithi Office on payment of Rs. 5-00 each. The tender should specify the rate at which each article will be supplied, it being understood that each article conform to first grade standards and is free from adultration etc. The rate so tendred will include the cost of transport to the Hostel.

The tenders will be opened at 5-00 p. m. on 8-6-70 at Panchayat Samithi Office by the Block Development Officer, Buchireddipalem. The undersigned reserves the right to reject any tender without assigning any reasons what so ever. The sanctioned rate for food charges is Rs. 23 00 (Twenty three) per boarder per month The supplies should be made from the date of opening of the Hostel which will not be not later than 15 7-1970.

The daily quantity of articles to be supplied is as follows:

Rice	438 gms.	per boarder Per day
Toor dhal	44 gms.	do
Gingely oil	17.00	do
Vegetable	0-03 paise	do

with required amounts of consigoments such as Chillies Tamarind, Onions, Charcoal, fire-wood etc.

The successful tenderer should produce solvency certificate for Rs. 10.000.00 and should execute an agreement with the panchayat Samithi before the commencement of the supply of food stuffs to the hostel

(Sd.) C. S. R. ANJANEYULU,
Block Development Officer,
Buchireddipalem

ఎం. ఎల్. సి. ఎన్నిక శుభపరిణామం

కడకు తిప్పట, ఖర్చూలేని నిష్పోటీ ఎన్నికైంది!

కంట్రాక్టర్ల ఎలక్షన్లలోనూ అదృష్టవంతులే వీరు!

మా ఆకాంక్షలు అప్పుడప్పుడు నెరవేరుతుండడం నిజంగా మాకు సంతోషాన్ని కల్గిస్తుంటుంది. నిష్కల్మష హృదయం నుండి వెలువడేమాటకు ఆ ప్రభావం వుంటుందేమోననిపిస్తుంది. గత వారం ఆఖరున వ్రాశాము: "వచ్చే శుక్రవారానికి ఈ ఎన్నిక విషయంలో క్రమ్మిన మబ్బులు తొలగిపోవాలని; విద్రోహ ఆలోచనలు గిలోచనలు నశసిపోవాలని; అంతా సుఖాంతం కావాల"నే ఆకాంక్షను వెలిబుచ్చాము. శుక్రవారం వచ్చేసరికి ఆ విధంగానే జరిగింది; ఓట్లకు విజ్ఞప్తి బదులు, ఓటర్లకు కృతజ్ఞతలు తెలియచేసే ప్రకటనలు వెలువడుతున్నవి. ఈ శుభపరిణామం హర్షదాయకమైంది.

• • •

1 తేది వాస్తవీళ్ళు అందరూ హైదరాబాదుకు పరుగెత్తారు. నెల్లూరుకు వచ్చిన కేంద్రమంత్రి కె. వి. రఘునాథరెడ్డిగారు ముఖ్యమంత్రిమాటగా సంజీవరెడ్డి ప్రభృతులతో ఏదో చెప్పినట్లుంది. దానిమీదట ఈ వ్యూహాణం. ఆదీకార, 3 తేది విత్‌డ్రాయల్సు; ఈలోగా ముఖ్యమంత్రిగారికి కనపడడం అవసరమని సంజీవరెడ్డి భావించి వుండవచ్చు. ముఖ్యమంత్రి సంజీవరెడ్డికి గట్టిగా చెప్పాడట — ఎస్. వి. కృష్ణారెడ్డి నామినేషను తక్షణం వుపసంహరింపచేయమని. సంజీవరెడ్డి మారు మాట్లాడకుండా, శిరోధార్యమనిచెప్పి వచ్చేశారట. రామగోపాలరెడ్డి ముఖ్యమంత్రి వగైరాలను కలసుకున్నాడు. చెంచురామానాయుడుగారు ఎస్. వి. కె. చేత నామినేషను వేయించడం తీవ్రమైన ప్రతిష్ఠావిషయంగా తీసుకుని, చెప్పవలసినవారికి చెప్పవలసిన విధంగా కాస్త దృఢంగానే చెప్పారట.

వీటన్నిటి పర్యవసానం 3 తేది తెల్లవారేసరికల్లా నామినేషను వేయించడానికి పట్టుకొచ్చినట్లే, ఎస్. వి. కె. ను, వుపసంహరణకు పట్టుకరావడం; ఆయనా విత్‌డ్రా చేసుకోడానికి సంసిద్ధం కావడం; పదకొండు గంటలకల్లా అందరి సమక్షంలో ఆయన విత్‌డ్రా చేసుకోవడం జరిగిపోయింది. ఆనం వెంకటరెడ్డి, సోమిరెడ్డి రాజగోపాలరెడ్డికూడా అప్పుడే వుపసంహరించుకున్నారు. చిరతానూరు సుబ్రహ్మణ్యం మిగిలివుండినాడు. సంజీవరెడ్డి ముఖ్యమంత్రికి టకకాల్ బుక్‌చేసి, రిసీవర్ సుబ్రహ్మణ్యం చెవిలో పెట్టాడు. సుబ్రహ్మణ్యానికి ముఖ్యమంత్రిమాట ఏమి వినబడినట్లు లేదుకాని, సంజీవరెడ్డి మంత్రం బాగా పనిచేసింది; ఆయనా పాపం తెగతేరకు విత్‌డ్రా చేసికున్నాడు. గునుపాటి రామచంద్రారెడ్డి, దేగా రామగోపాలరెడ్డిగారలు నిష్పోటీగా ఎన్నికైనట్లు కలెక్టరు ప్రకటించారు, ఆ విధంగా సర్టిఫికేట్లు కూడా ఇచ్చారు. ఇంతవరకు మనం కంట్రాక్టర్లని పిలుస్తుండిన వీరిద్దరు ఆనాటితో ఎం. ఎల్. సి. లైపోయ్యారు!

• • •

ఎస్. వి. కె. నామినేషను కడకు విత్‌డ్రా చేయక తప్పదనేది సంజీవరెడ్డికి తెలుసు. శ్రీ సంజీవరెడ్డి 27 తేది ఈ పరిశీలకునితో అన్నివాదాలూ చేసి ఆఖరున ఒక మాటన్నాడు—ఎటుండి ఎటువస్తుందో, తొందరపడవద్దు అన్నాడు. అప్పుడే అనుకున్నాం—ఇది విత్‌డ్రాకాబొయ్యే నామినేషనని. సంజీవరెడ్డిగారి క్రొత్త సహచరులొకరు కూడా ఆ మాటే అన్నారు. అట్లనే జరిగింది.

ఎటూ వుపసంహరింపక తప్పదని తెలిసీ, సంజీవరెడ్డి పొరపాటు పడడం విచారంగానేకాదు, వింతగా కూడావుంది. సంజీవరెడ్డి గత రెండేళ్లుగా అనుసరిస్తున్న సౌమ్య సామరస్య వైఖరి ఒక్కసారి ఈ విషయంలో అదృశ్యం కావడం కూడా విచారకరమే. వ్రతం చెడుచుకోవడం తప్ప సంజీవరెడ్డికి ఇంకేమీ మిగలలేదు.

రామగోపాలరెడ్డి పేరు వినబడడం తోటే ఎస్. వి. కె. నామినేషను రావడంతో, దీనికి మూలం హైదరాబాదులో ఏమైనావుందా అనే అనుమానం కొందరిలో కలుగకపోలేదు. ఒకటోతేది జరిగిన వృత్తాంతాన్ని విన్నప్పుడు, ఈ అనుమానాలు నిరాధారాలని తేలింది. ముఖ్యమంత్రి కాంగ్రెస్ అభ్యర్థులిరువురి విజయాన్ని చిత్తశుద్ధితో వాంఛించారని, వీరి విజయం అఖిలభారత స్థాయిలో తన—తన అధికార కాంగ్రెస్ ప్రతిష్ఠకు అవసరమని అభిప్రాయపడినారని తెలిసింది. స్థానికంగా సరివుద్ధి విధానం (బ్యాలెన్స్ ఆఫ్ పవర్) కూడాఅవసరమనుకున్నారో ఏమో తెలియదు. ముఖ్యమంత్రి ఈ విషయంలో సముచితంగా, గంభీరంగా, నాయక లక్షణంతో వ్యవహరించారని చెప్పకతప్పదు. ముందు పొరపాటు పడ్డా, వెంటనే సవరించుకోగలిగిన శ్రీ సంజీవరెడ్డి విజ్ఞత కూడా అభినందనీయమైంది.

• • •

అనారోగ్యంతో, ప్రమాదకరమైన జబ్బుతో ఆస్పత్రిలో వుండి తాననుకున్న అభ్యర్థికి ముఖ్యమంత్రి ఆమోదం పొందడంలో, ఆ అభ్యర్థి విజయానికి సహాయపడడంలో, ఆ అభ్యర్థికి పోటీలేకుండా చేయడంలో నాయుడుగారు తీసుకున్న శ్రమ, పట్టుదల, నిజాయితీ చూచినవారు ఆశ్చర్యచకితులవుతున్నారు. నాయుడుగారి నిజాయితీ, మాట నిలకడతనానికి రామగోపాలరెడ్డి ముగ్ధుడయ్యాడు. రామగోపాలరెడ్డి ఎన్నిక నాయుడుగారి ప్రతిష్ఠను పెంచింది.

• • •

ఎస్. వి. కె. నామినేషను వ్యవహారంలో చాలమంది పాత్ర చాలరకాలుగా వుంది. ఇందుమూలంగా చాలమంది అవ్యక్తులయ్యారుకూడా!

ఈ విషయంలో ఎస్. వి. కె. ని ఏమనగలం? పనికిరావు పొమ్మన్నవాళ్ళే పిలిచి ఇస్తామంటే ఎవరికైనా ఆశ కలుగదా? ఆ ఆశను నిగ్రహించుకోలేకపోయాడు, అవివేకి అయ్యాడు ఎస్. వి. కె. అంతే!

భేర్కొణ చంద్రశేఖరరెడ్డిగారున్నారు— ఆయనకు ఎస్. వి. కె. నామినేషను, విత్‌డ్రాయలు అయిన తర్వాతనే తెలిశాయి! ఆయనొక నిజమైన సైనికుడు— పోరాడమంటే పోరాడుతాడు, విరమించమంటే విరమిస్తాడు! అయితే నామినేషను— విత్‌డ్రాయలు మధ్యవుండిన ఆ వారంరోజుల్లోనే ఎస్. వి. కె. సుప్రచారంలో నుంచి, కొంత వదిలించారనికూడా అంటారు.

మేనకూరు గోపాలకృష్ణారెడ్డి ఇక్కడా నదింగ్గంలో పడినట్లుంది. పెద్దల గోపాలకృష్ణారెడ్డిని నిర్ణయించినందుకు నాయుడుగారిమీద కోపం; ఎస్. వి. కె. అభ్యర్థిత్వం ఇష్టంలేదు; రామగోపాలరెడ్డిని బలపరచడానికి క్రొత్త సంబంధం వల్ల సాహసంలేదు. దేవుడు మేగారి అవస్థను చూశాడు, పోటీలేకుండా చేశాడు!

1 తేది సాంబిరెడ్డిగారు కూడా హైదరాబాదులో వుండినారట. ఎస్. వి. కె. అభ్యర్థిత్వాన్ని సంజీవరెడ్డి వ్యతిరేక ప్రచారానికి బాగ వినియోగించుకున్నాడన్నారు. ఎస్. వి. కె. పేరును తాను ప్రతిపాదించుటకుకూడా సంజీవరెడ్డిగారే కారణమని చెప్పాడనికూడా అన్నారు.

రామగోపాలరెడ్డి సెలక్షన్ స్థానిక సిండికేటియుల్లో సంతోషాన్ని కల్గిస్తే, ఆయన పోటీలేని ఎన్నిక మహానందాన్ని కల్గించింది. వారి వుత్సాహం పరవళ్ళు త్రొక్కిందనుకోండి! రామగోపాలరెడ్డి అభ్యర్థిత్వం పట్ల వీరి వుత్సాహం అపోహలకు, వ్యతిరేక ప్రచారాలకు ఆస్కారం కల్గించింది. రామగోపాల్ సిండికేటియుడని, అందువల్ల ఆయన్ని సెలక్టు చేయవద్దని ముఖ్యమంత్రికి చెప్పడం జరిగిందట. నాయుడుగారు ఏకేటో రామగోపాలాకేసే అని చెప్పడం సముచితంగా వుంటుంది. నెల్లూరుజిల్లాకు సంబంధించినంతవరకు ఇండికేట్లు సిండికేట్లు పేరుకు మాత్రమే; నిజంగా వుండేది ఆనంవారి వర్గం, ఆనంవారి వ్యతిరేకవర్గం. పూర్వం వుండినదే; ఇప్పుడు కొనసాగుతున్నదదే! రామగోపాల్ సెలక్షను, ఎలక్షను ఈ రెండో వర్గానికి విజయమని కాకుండ, బలమని చెప్పవచ్చు.

• • •

ఆనం వెంకటరెడ్డిగారు నామినేషను ఎందుకువేశారా అనేది ఈనాటికీ సరిగా తెలియలేదు. సంజీవరెడ్డికోసం వేశారు, సంజీవరెడ్డికోసం వుపసంహరించుకున్నారు అని చెప్పుతుంటే సరిపోతుంది.

వెంకటరెడ్డిగారు సీరియస్‌గానే నామినేషను వేశారని నమ్మడానికి, ఆయన ఓటర్లకు పంపడానికి తయారుచేసిన అప్పు వుత్తరమే నిదర్శనం. ఆయనొక 'పవిత్ర ఆశయం'తోనే పోటీచేయ దలచినట్టుకూడా వుంది. "నానాటికి క్షీణించి పోవుచున్న ప్రభుత్వ యంత్రాంగమును చక్కదిద్ది నిర్దుష్టమైన పరిపాలన ప్రజలకు లభించు మార్గమును అన్వేషించుకొనుటే నామహదాశయము. ఇదే నా యీ అభ్యర్థిత్వ ధ్యేయము" అన్నారువారు, తన మేనిఫెస్టోలో!


• • •

రామచంద్రారెడ్డి, రామగోపాల్‌గారలు ఇంత సులభంగా ఎం. ఎల్. సి. లు కావడం చాలమందికి నోరూరించింది. ఛాన్సు పోగొట్టుకున్నామే అని చాలమంది పరితపించారు. రామచంద్రారెడ్డిగారికి సంబంధించినంతవరకు తిప్పట, ఖర్చు పూర్తి అయినతర్వాత పోటీలేకుండా పోవడం జరిగింది. తిరక్కుండా, ఒక్క ఓటును చూడకుండా, ఒక్కపైసా ఖర్చుపెట్టకుండా వచ్చినవాడు రామగోపాల్. కంట్రాక్టర్ల అదృష్టం ధనార్జనలోనేకాదు, ఎన్నికలలో కూడా వున్నట్లుంది. లేకుంటే— మొదట ఆలోచన, అభిరుచిలేని రామచంద్రారెడ్డిగారు అభ్యర్థిత్వానికి అంగీకరించడం; అసలు ప్రస్తావనలోనేలేని రామగోపాల్ పోటీలేకుండా ఎన్నికకావడం అదృష్టంకాక ఏమంటారు? అదృష్టమేకాదు, వీరిద్దరి సహృదయతకూడా నిష్పోటీ ఎన్నికకు దారితీసిందని మా అభిప్రాయం. రామచంద్రారెడ్డి, రామగోపాలరెడ్డిగార్ల విజయాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

—మా. రా. ప.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30



తలమంచివద్ద పట్టాలుతప్పిన ఢిల్లీ జనత పెట్టెలు

కూనిరాగాలు

(1వ పేజీ తరువాయి)

టైపిస్టులుగానీ, ఇంతవరకు సదరు తాలూకా ఆఫీసుకు తెలుగు టైపుమిషన్‌రాలేదు. వచ్చే లోగా పను చేస్తున్న తెలుగు టైపింగ్ మర్చిపోవచ్చు. ఉ. ప. కు గానీ, క్లార్కు లాఫీసుకుగానీ తె లు గు టై పు మి ష న్లు రాలేదు.

రెండేళ్లక్రితం నెల్లూరు ము న్సి ప ల్ కౌన్సిల్ సమావేశంలో తెలుగు భాషలో కొంతకు కొంత నిత్యావరిపాలన కొనసాగే ట్లు చూడాలన్నారు కౌన్సిలర్ ముఖ్యులు, అధ్యక్షులవారు తెలుగు టైపుమిషన్ తెప్పిస్తామన్నారు, ఆమేరకు పోక తీర్మానం కూడా పెట్టారు. సదరు తీర్మానం దరిమిలా బుట్ట దాఖలైనట్లున్నది. ఇదీ జిల్లాలో తెలుగు టైపుమిషన్లకథ.

* * *

మొన్నవారం 26 తేది సాయంత్రం రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి స్పెషల్ రైలులో కుటుంబసమేతంగా ఢిల్లీకిపోతూ నెల్లూరు స్టేషన్‌లో ప ది హే ను నిముషాలు సేపు ఆగారు; ప్రజలకు దర్శనమిచ్చారు.

కమిటీలో సభ్యులెవరో గాని 'కమిటీ ఆఫ్ హోస్ట్సు' అంటే, ఆహ్వానసంఘం పేర స్వాగత సన్నాహాలకోసంగా కొంత సమీకరణ జరిగింది.

ఊరకే రైలుస్టేషనులో ఆగుతారేమో ననుకొంటే కాదు చిన్నసభకూడా జరుగు తుందన్నారు. ప్లాట్‌ఫారంమీద ఖరీదైన సోఫాలు అమర్చి అ ప్రక్క యీ ప్రక్క ఫ్యాన్లు అమర్చిపెట్టారు. అం త వ ర కు బాగానేవుంది. మరోప్రక్క బండెడన్ని గుడ్డలు (పంచెలు, చీరలు). బంజరు భూములపట్టాల కాగితాలకు రివెన్యూ అధి కారులు కావలాకాస్తున్నారు. మరోప్రక్క ప్లాట్‌ఫారం క్రింద రైలుపట్టాలమీద ఆరా మొగా జనం కొన్నివందలమంది కూర్చొ నుండినారు. ఆంధ్రరాష్ట్ర ఆ ది మ జా తి సేవకసంఘాధ్యక్షులు శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య వారికేదో హె చ్చ రి క లు చేస్తుండినారు.

రాష్ట్రపతిగిరిగారు రైలునుండదిగి ప్లాట్ ఫారంమీద అమర్చబడిన సోఫా వేదిక వద్దకువచ్చి ఆ సీ ను పై ఈ వెనుకబడిన జాతుల తెగలవారికి పట్టాలు, పంచెలు, చీరలు పంచుతారన్నారు. పూర్వం పట్టా లంటే బం డి వ ట్టా ల క్రిందనే లెక్క. స్వాతంత్ర్యమొచ్చిన తర్వాత ఈ పదానికి ఇంత త్వరలో అ ర్థ ం మారిపోతుందని ఎవరూ అనుకోలేదు. ఇప్పుడు పట్టాలంటే బండిపట్టాలుకాదు, బం జ రు భూ ము ల పట్టాలు. రోజులు మారిపోయాయి, మం త్రుల సంఖ్య పెరిగిపోయినతర్వాత, పిల్ల చేసేపనులూ తగ్గిపోయినతర్వాత ప్రతి సభలో మంత్రిపుంగవులచేత ప ట్టా లు పంపకంచేసే కా ర్య క్ర మా లు ఎక్కువై నాయి. ఇప్పుడు రాష్ట్రపతిగారి చేతకూడా వీటి పంపకం జరుగుతుండంటే నాకేమీ ఆశ్చర్యం కల్గలేదు!

తీరా రాష్ట్రపతిగారి స్పె ష ల్ రై లు వచ్చింది. ఆగింది. సంస్కృత పండితులు వేదఘోష ప్రారంభించారు, రా ష్ట్ర ప తి రైలుపెట్టె ద్వారందగ్గరకువచ్చారు. రెండు మూడు నిముషాలసేపు గీపెట్టినట్లు మం త్రాలు చదివారు. త ర్వా త మున్సిపల్ ఛైర్మెన్ ఆనం వెంకటరెడ్డి, మంత్రి ఆనం సంజీవరెడ్డి వగైరాముఖ్యులు పూలమాలలు వేసారు. ఎంతసేపటికీ రాష్ట్రపతి రైలుదిగి సోఫావేదికవద్దకు రాలేదు. కొంచెంసేపైన తర్వాత వారు దిగిరావడంలేదు అన్నారు. ఆమాయిన రివెన్యూవాళ్ళు ఏవో రెండు పెట్టెలదిని ఎవరో వారిద్దరకు రాష్ట్రపతి చేత అక్కడనుంచే పంచలు, పట్టాలు పంపకం చేయించారు. పిద్పాపాటీ ఆయిన తర్వాత రైలు కదిలింది. కదిలిపోబోయే ముందు ఎవరో పాపం ఇద్దరు రాష్ట్రపతికి చిరిచావలు అందించారు. ఆయన వాటిని త్వరంగా రైల్లోపెట్టుకున్నారు.

రైలు కదిలిపోయింది, రాష్ట్రపతి దిగ కుండానే, జరుగుతుందన్న సభ జరగ కుండానే, పంచుతారన్న పట్టాలు, పంచెలు సరిగా పంచకుండానే! అందుకోసం దూరా భారాలనుండి రప్పించబడిన అనాథలలో మిగిలిపోయిన అసంతృప్తిని గమనించిన వారెవరు?

* * *

గతవారం తలమంచివద్ద ఢిల్లీ జనతా రైలు ప్రమాదానికి ఎందుకు గురైనట్లో? తలమంచి ప్రా ం త ం కాస్త కమ్యూనిస్టు వాసనవున్న ప్రాంతం గా బ ట్టి విద్రోహ కాండ అయివుండవచ్చునని కొం ద రు వూహించారు. ఏమో? ఆ ప్రమాదస్థలానికి వెళ్ళి చూచిన తర్వాత 'లోకలిస్టులు' అట్లాంటిదేమీ కారణమై వుండకపోవచ్చు ననిపించింది. మరి కారణం?

అంతకుముందు రెండురోజుల క్రితమే విప్రగుంటవద్ద ఎక్స్‌ప్రెస్ రైలుకు పెద్ద ప్రమాదమేదీ సంభవించకపోయినా చిన్న డీ రైల్‌మెంటు జరగడం గమనార్హమైన విషయంగా కనబడుతున్నది. రైల్వేట్రాక్ (లైను) లో లోపమేమైనా వుండాలి. లేక రైలుచక్రాల్లో ఏదోబిగవూడిపోయివుండాలి. ఈ రెంటిలో ట్రాక్ లోపమే ఈ ప్రమా దానికి కారణమై వుంటుందని విషయజ్ఞులు వూహిస్తున్నారు. సరిగ్గా హోమ్ సిగ్నల్- నార్త్‌కేబిన్ మధ్య ప్రమాదం జరిగింది; రైల్వే లైన్లక్రింద వుండే స్లీపర్సు పరిశీలిస్తే కొంతవరకూ వ ర స గా కొయ్యస్లీపర్సు వుండి ఆ త ర్వా త ఇనపస్లీపర్సు ప్రారంభ మైనచోట పిర్సడివున్న ట్రాక్ లోపం ఈ ప్రమాదానికి కారణమైవుండాలి. అక్కడికి కొన్నిగజాల దూరంలోనే సిగ్నల్ లైను మారే పాయింటువుంది. ఈభాగంలో రైల్వే లైను వెల్డింగ్ తీసుబట్టి కారణం అదే ఆ యి వు ం డ వ చ్చు న ని వూహించబడు తున్నది. తనిఖీకివచ్చిన రైల్వే ఉన్నతాధి కారులుకడకు ఏమిచెబ్బారో?

హైదరాబాదు లేఖ

(మొదటపేజీతరువాయి)

కాలంగా సరావి తీరుతుందని భావించబడు తున్నది.

ప్రత్యేక రాష్ట్రోద్యమం తె లం గా ణా ప్రజాసమితి అధ్వర్యాన జరిగింది. ప్రజలకు ప్రజాసమితి పట్లనేకాని ఏ వ్య క్తి పై న ప్రత్యేకంగా అభిమానంలేదు కాబట్టి ప్రజా సమితి అభ్యర్థి గె లి చి తీరుతాడని ప్రజా సమితి అ ధ్య క్ష ుడు డా॥ చెన్నారెడ్డిగారి విశ్వాసంలాగా కనిపిస్తున్నది. అం దు కే ప్రజాసమితి నిర్ణయాల్లో ఇతరులజోక్యాన్ని ఆయనేమాత్రం సహించడంలేదు. పైగా ఆయనకు ముందుముందు ప్రజాసమితిని ప్రాంతీయ రాజకీయపక్షంగా నిర్మించాలనే ఉద్దేశంకూడా వున్నట్లు కనిపిస్తున్నది.

—మా. హై. వి.

ఈవారం విశేషాలు

(2వ పేజీ తరువాయి)

మంత్రి ఆహ్వానించగా ఆయన అందుకు వప్పుకోలేదట. ఇంట్లో కానీ, ఆఫీసులో గానీ ఎప్పుడూ టోపీ వే సు కో ని సాంస్కృతిక కార్యకలాపాల మంత్రి పుంగవుడు జపాను ప్రయాణం దృష్ట్యా తన సూట్లలో అనుసరించవల్సిన మార్పుల విషయమై మిత్రులతో మంతనాలు చేస్తు న్నాడట. బాగుందిగదూ వరస. ప్రతి పక్షీయులకేం అంటుంటారు, క్షామాలు వరదలూ మనదేశంలో ఎప్పుడూ వుండేవే గదా. ఎక్స్‌పో ఎప్పుడంటే అప్పుడు మన కోసం పెడతారా ఏం? ఒకసారి పోయి రానీండి పాపం! వీళ్ల ప్ర యా ణా ని కి కేంద్రం నుండి తుది అనుమతి రావల్సి వుంది.

Phone 444

Not only

MAFATLAL

But also other 33 Mill's

fabrics

Shirting

Coating

Available

City Dress Home

Trunk Road - Nellore

BINNY

Fabrics For

School Uniforms

Now available in plenty

at your favorable Shop

MODERN STORES

Trunk Road - Nellore

Phone: 421. Estd: 1944.

నోటీసు

ఇందు మూలముగ నాగులవల్లి నామ సుబ్బరామ్మ మెమోరియల్ కో ఆపరేటివ్ హౌసింగ్‌సొసైటీ సభ్యులం దరి కీ తెలియ జేయునదేమనగా మొదటలిస్టులో కేటా యించబడిన స్థ ల ము ం కు కట్ట వ సిన రు 100 లు యీ దినం అనగా 5-6-70 తేది కట్టని సభ్యుల స్థలములను గురించి తీర్మా నము చేయుటకు తే 13-6-70 ది సాయం త్రము 4-30 గం॥లకు సెక్రటరీ వారి గృహ ఆవరణములో సర్వసభ్య సమ వేశము జరుపబడును కాన సభ్యులందరు సభకు రావలసినదిగా కోరుచున్నాను.

--అల్లాడి వాసుదేవన్

సెక్రటరీ

FOR SALE

JAWA 0.5

Motor Cycle

in good condition.

Please contact:

Zamin Ryot - Nellore

పూలమొక్కల టోకు అమ్మకం

క్రోటన్, పామ్స్, ఫెర్న్స్ వగైరా వివిధ రకాల పూలమొక్కలు మొత్తం 400 పూల కుండీలుదాకా వున్నవి. ఇవన్నీ టోకున అమ్మబడును.

ఎం. ఆర్. బేగ్,

బాంబే టైలర్స్ - రైల్వేరోడ్, కావలి.

పంచాయతీ ఎన్నికలు

పంచాయతీ ఎ న్ని క ల ప్రచారానికి కావలసిన కరపత్రములు, డోర్ పోస్టర్లు, గుర్తులుచూపించు నమూనాలు, మార్కింగ రబ్బరుస్టాంపులు (ముద్దర్లు)మావద్ద తయా రుగావున్నవి.

అరుణా ప్రింటర్సు

ఆంజనేయస్వామి దేవస్థానం సమీపమున

రాయాజీవీధి - నెల్లూరు

ప్రకటన

కెంచం ఏజన్సీస్,

శిఖరంవారివీధి - నెల్లూరు.

పై ఫర్మ 1-6-70 తేది డిసాల్వు కాబడి, మాలో 2-వ పార్ట్నరు గునుపాటి చెల్వపిళ్లె పై కంపెనీలోని స్టాకులు రావ లసిన బాకీలు తీసుకొని, యివ్వవలసిన బాకీలు సదరు గునుపాటి చె ల్వ పి ళ్లె యివ్వులాగునూ ఏర్పాటు చే సు కొ ని నాము. కాబట్టి పైకంపెనీకి రావలసిన బాకీలతోగాని, పైకంపెనీ ఇవ్వవలసిన బాకీలతోగాని నాకు ఏలాటి హక్కు బాధ్య తలులేవు.

కెంచం పురుషోత్తమరావు.

ఇల్లు అమ్మకం

కొవ్వూరులో శ్రీ మల్లారెడ్డిగారి క్రైన్ మిల్లు ప్రక్కన (రైల్వేస్టేషన్ సమీపం) గల్లు 30 అంకణములు కట్టుబడితో 130 అంకణములు ఖాళీస్థలము, మంచినీరు కెంపాయిబెట్టు, మంచిగాలి తదితర వస తులుగల పెద్దభవనము వి క్ర యి ం చ బడును. వివరములకు:

ఏ. సత్యవతమ్మ,

(ఆయుష్మంతుడ్లో ఇదను).

జిల్లాపరిషత్తు, నెల్లూరు

టెండరు నోటీసు

Rc. No: F-3174/70

1970-71 సంవత్సరములో నెల్లూరు జిల్లాపరిషత్తుకు 'కేర్' సంస్థవారిచే సర ఫరాచేయబడు ఆహారపదార్థములు అనగా **C S. M.** మి క్చ రు, బా లా హా రు ఆయిల్ డబ్బాలు, రవ్వబస్తాలు, గోధుమ బస్తాలు, పాలపొడిపెట్టెలువగైరాలు లారీ లలో ఈక్రింద తెలియచేయబడిన విధ ముగా రవాణాచేయుటకు లారీ కంపెనీల నుండి, లారీ యజమానులనుండి 'సీల్డు' టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారిచే పిలువబడుచున్నవి.

1. నెల్లూరు రైల్వే గూడ్సుషెడ్‌నుండి **A P S.W C** గోడౌన్సుకు.

2. **A.P S W C** గోడౌన్సునుండి నెల్లూరుజిల్లాలోని పంచాయతీసమితి కార్యా లయముల ముఖ్యస్థావరములకు:

మొదటి టెండరు: ఆయాకాలములలో దిగుమతియగు షుమారు ఈ దిగువ తెలి పిన ఆహారపదార్థములు నెల్లూరు రైల్వే గూడ్సు షెడ్‌నుండి**A P.S.W.C.** గోడౌ న్సుకు రవాణాచేయవలసియుండును.

(1) **C.S M** మిక్చరు	15000 బస్తాలు	
(2) బాలాహారు	15000 బస్తాలు	
(3) ఆయిల్ డబ్బాలు	10000 బస్తాలు	
(4) గోధుమ బస్తాలు	15000 బస్తాలు	
(5) గోధుమరవ్వ	15000 బస్తాలు	
(6) పాలపొడి	10000 బస్తాలు	

రెండవ టెండరు: పై ఆహారపదార్థ ములు ప్రతినెలా జిల్లాలోని పంచాయతీ సమితుల ముఖ్యస్థావరములకు రవాణా చేయవలసియుండును:

టెండర్లు పెట్టువారు ఈదిగువ మొత్త ములను "నెల్లూరు జిల్లాపరిషత్ జనరల్ ఫండు"కు చెల్లించి, టెండర్లు పెట్టవలసి యుండును.

పనిపేరు: (1) నెల్లూరు రైల్వేగూడ్సు షెడ్‌నుండి **A,P S W C** గోడౌన్సుకు: టెండరు దాఖలుచేయునపుడు కట్టవలసిన మొత్తము రూ. 300 లు, టెండరు అంగీక రించినతరువాత కట్టవలసిన మొత్తము: రూ. 500 లు.


(2) ప ని పే రు: **A.P S W C.** గోడౌన్సునుండి నెల్లూరుజిల్లాలోని పంచా యతీసమితుల ముఖ్యస్థావరములకు: డిటో రూ. 500 లు. డిటో రూ. 1500 లు.

టెండరుఫారములు, టెండరు కండి షన్సు కావలసినవారు మొదటి టెండరుకు రూ. 2, రెండవ టెండరుకు రూ. 5 లు, నెల్లూరు జిల్లాపరిషత్ జనరల్‌ఫండు"కు చెల్లించి పొందవచ్చును.

టెండర్లు టెండరుఫారములో భర్తీ చేసి నెల్లూరు జిల్లాపరిషత్తు కార్యదర్శివారి పేర విడివిడికవర్లలో పంపవలెను. కవర్ల మీద "కేర్" ఆహారపదార్థములు రైల్వే గూడ్సుషెడ్‌నుండి **A.P.S W.C.** గోడౌ న్సుకు రవాణాచేయుటకు టెండరు, 'కేర్' ఆ హా ర పదార్థములు **A P S.W C.** గోడౌన్సునుండి సమితుల ముఖ్యస్థావరము లకు రవాణాచేయుటకు టెండరు అన్నమాట రిజిస్టరుపోస్టుద్వారాకాని, స్వయముగాని 27-6-70 తేది సాయంత్రం 3 గంటల లోగా దిగువ సంతకముచేసినవారికి చేరు నట్లు పంపవలయును. తరువాత వచ్చిన టెండర్లు నిరాకరించబడును. సకాలములో చేరినటెండర్లు 27-6-70 తేది సాయంత్రం 4 గంటలకు కార్యదర్శివారిచేగాని, లేక వారిచే నిర్ణయింపబడినవారిచేగాని తెరువ బడును. ఎట్టికారణములు తెలియచేయకనే ఏటెండరుగాని, అంగీకరించుటకుగాని లేక నిరాకరించుటకుగాని జిల్లాపరిషత్తు కార్య దర్శివారికి సర్వహక్కులుగలవు.

ఎం. ఎ. సత్తార్,

సెక్రటరీ.



వివాహమునకు-ముందు-వెనుక పోయిన యవ్వనమును తిరుగా పొందండి

మీ వ్యాధి వివరమైనను దిగులుపడవద్దు. పురుషత్వం తక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వ్యసనం, స్వప్నస్ఖలితం శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన **డా. సూరజ్ చౌదరిగారిని** సంప్రదించండి.

సూరజ్‌చౌదరిడిస్పెన్సరి, కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట, 16/112, ట్రంకురోడ్డు-నెల్లూరు

మంగళ గిరిరోడు **R. T. C.** బస్టాండు ఎదుట, గుంటూరు-1.

నెల్లూరు మునిసిపాలిటి

టెండరు నోటీసు

RC. F2. 1094/70

* * *

నెల్లూరు పురపాలక సంఘమునకు షుమారు 150 నైట్‌సాయిల్ డ్రమ్ములు మరియు ఇంకా యితరములు సరఫరా చేయుటకుగాను సీలువేయబడిన టెండర్లు చేరు వేయగా తే 22-6-70 ది సాయంత్రము 4 గంటలలోగా నెల్లూరు పురపాలకసంఘ కార్యదర్శిగారిచేతగాని, వారిచే అధికారము పొందినవారి చేతగాని స్వీకరించబడును. వచ్చిన టెండరుదార్ల సమక్షములో అదే రోజు సాయంత్రము 4-30 గంటలకు టెండర్లు విప్పబడును. నిర్ణీత పారమునతోను, నిర్ణీత కాలములోను రాని టెండర్లు పరిశీలింపబడవు. టెండరు పెట్టదలచువారు తే 22-6-70 ది లోపు ఒక్కొక్కదానికి రు 750/- ధరావతు చెల్లించి పొందిన రశీదును టెండరులో జత పరచవలయును. టెండరు షెడ్యూలును రు 5/- చెల్లించి టెండరు షరతులతోడి నెల్లూరు పురపాలకసంఘ కార్యాలయమునుండి 22-6-70 తేది లోపల పొందవలయును.

--యం. ఏ. రషీద్,
కమీషనరు.

నెల్లూరు ఎస్టేట్సు అబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టులో

T O. P. 6 of 69

పంగాస్నుల వెంకటేశ్వర్లు —పిటీషనరు.

1. మద్దూరి సుబ్రహ్మణ్యం వగైరాలు —రెస్పాండెంట్లు.

4-వ రెస్పాండెంటు యద్దనపూడి సుబ్రహ్మణ్యం, సాకిన 156/14 సుందర అయ్యరువీధి, చిత్తూరు గారికి:

గవర్నమెంటువారు **Take over** చేసిన దొండ్లేరు ఎస్టేటులో తమకుగల 0.15 భాగం డిక్లేర్‌చేసి గవర్నమెంటు వారు డిపాజిటుచేసిన ఫైనల్ కాంపెన్‌సేషన్, **In term payments** లో నుంచి రూ 830-20 లకు తనకు చెల్లించవలసినదని పిటిషనరు పిటిషను పెట్టుకొనియున్నాడు, సంగతివిషయమై సెకసల అభ్యంతరములు 18-6-70 తేది హైకోర్టు వారివద్దకు హాజరై తెల్పుకొనవలెను.

—ఆర్. వి. గోవిందరావు,
పిటిషనరు అడ్వకేటు.

వేలం ప్రకటన

* * *

కావలి సబ్‌కోర్టులో అసలు నెంబరు 80/1962 రు దావా పి. వెంకటసుబ్బాయిలా కోవూరు తా॥ అన్నారెడ్డిపాలెం, పంచేడు గ్రామంలోని శ్రీ రామయోగి మఠం కాలాకు స॥ 1374 ఫసలి మొదలు స॥ 1379 ఫసలీలలో రిశీవరుగారు వేలం ద్వారా యిచ్చిన భూములున్ను శ్రీరామ యోగిమఠంలోని కొబ్బరున్ను స॥ 1380 ఫసలీ నకు 21-6-70 తేది ఆదివారం మధ్యాహ్నము 2 గంటలకు కావలిలో రిశీవరు గారి యింటివద్ద యేలం జరిపి ఎక్కువ పాటదార్లకు కౌలుకు యివ్వబడును. పాట తెగినవెంటనే ఎక్కువ పాటదారుడు పూర్తి పాటమొత్తమును రిశీవరుగారికి చెల్లించి కౌలు పొందవలెను. పాటపెట్టుటకుముందు ప్రతి పాటదారుడు రూ 200 లు ధరావత్తు కట్టవలెను. మిగత యేలం వివరములు, షరతులు యావత్తు యేలం సమయంలో పాటదార్లు తెలుసుకొనవచ్చును.

శ్రీరామగిరి సుబ్బారావు,
రిశీవరు - కావలి.

ప్రకటన

నాతమ్ముడు గంగినేని వెంకట సుబ్బయ్య వరకు చిన్నయ్య 17-5-68 తేది నాకు తన యావదాస్తి సెటిల్‌మెంటు చేసియున్నాడు కాని యీమధ్య అతను మరల తన ఆస్తిని పరాధీనముచేయుటకు ప్రయత్నములు చేయుచున్నాడని తెలియుచున్నది. అతనట్లు పరాధీనములు చేయుటకు అతనికి అధికారము లేదు. అట్లుచేసినను చెల్లనేరదు. కాన తెల్పడమైనది.

గంగినేని వెంకటచలం,
అప్పారావుపాలెం,
ఆత్మకూరు తాలూకా,
నెల్లూరుజిల్లా.

వైశ్య విద్యార్థులకు ఉచిత భోజనం

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట శ్రీ పాండురంగ అన్నదానసమాజ వైశ్య విద్యార్థి ఉచిత భోజనవసతి గృహము (హాస్టలు) 15-6-70 తేది నుండి మరల ప్రారంభింపబడును. నెల్లూరుజిల్లాలోని మిడిల్ స్కూలు, హైస్కూలు తరగతులలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన బీద వైశ్యవిద్యార్థులు తమ దరఖాస్తులను 10-6-70 తేదిలోగా సమాజకార్యాలయమునకు చేర్చవలయును. తర్వాత చేరిన దరఖాస్తుపారములు స్వీకరించబడవు. దరఖాస్తు పారములు 1-6-70 తేదినుండి సమాజ ఆఫీసులో యివ్వబడుచున్నవి. ఇతర వివరములు సమాజ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

షరా: గతసంవత్సరము హాస్టలులో వుండి ఉత్తీర్ణులైన విద్యార్థులుకూడా మరల క్రొత్తగా దరఖాస్తులు పంపవలెను.

శ్రీ పాండురంగ అన్నదానసమాజం,
పాలకవర్గ సభ్యులు.

స్థలము అమ్మబడును

నెల్లూరు రామలింగాపురం మెయిన్‌రోడ్డులో షుమారు 60 అంకణముల స్థలము, చుట్టు ప్రహరీగోడ, రెండువైపుల రోడ్డు, కొంచెము కట్టుబడి.

-: వివరములకు :-

పి. రామయ్య,
13/263, ముత్తరాజువారివీధి,
నెల్లూరు.

గుంటూరు ప్రి॥డి॥ము॥ కోర్టులో

O. S. 463 of 67 E. P 485 of 69

కొల్లి ముత్తారెడ్డి వగైరాలు—వాది(డి.హో.)
కొడవలి పిచ్చయ్య - ప్రతివాది (జె. డి.)

గుంటూరు డి॥ మంగళగిరి సబ్ డి॥లో చేరిన రామచంద్రపురం గ్రామంలోని (జె. డి.) ప్రతివాది) తాలూకు జప్తుఅయి వేలంకావలసిన స్థిరాస్తి వివరం: 1. డి. నెం. 41/బి, వ 1-93 టులో ఎ 0-96సెంట్లు భూమికిహద్దులు: [తూ] కొడవలి నారయ్య భూమి [ద] గుంటూరు శివయ్య భూమి [ప] వల్లూరు వకీరయ్య భూమి [ఉ] ధనేకుల సాంబశివరావు వగైరాలు యీ హద్దులమధ్యవున్న యే 0-96 1/2 టు శేరీ మాగాణీభూమి. షుమారు కిమ్మతు రూ. 8000 లు. అమీనాకిమ్మతు రూ. 9000 షరా: ఈఆస్తిలోవుండు ప్రతివాదికి(జె.డి.) కు సంపూర్ణ హక్కుభుక్తములుగలవు. ఇ.సి. దాఖలా ఎట్టిఅన్యాక్రాంతము లేవు. వేలం తారీఖు 29-6-70.

— పెమ్మరాజు సత్యనారాయణ,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

విద్యావిషయాలు

(6 వ పేజీ తరువాయి)

తేలింది. వెంకటగిరిది నాలుగోస్థానం. ఒక సంవత్సరంకాదు, రెండు సంవత్సరాలు గాదు వాకాయి దాదాపుగా ప్రతిసంవత్సరం యూనివర్సిటీలో అగ్రశ్రేణిలో వస్తుండడం విశేషమేకదా. అందులో కీలకమేమిటో మిగతా కాలేజీలుకూడా తెల్సుకోవాలి. విద్యార్థులకు అక్కడివారిచ్చే ప్రత్యేకశిక్షణ; పరీక్షలను దృష్టిలోవుంచుకొని ఇచ్చే తరిఫీదు తీరు తెన్నులు గమనార్హమైన విశేషాలు.

జిల్లాలో మొత్తంమీద అన్నికాలేజీల్లోను కల్పి 2460 మంది పి. యు. సి. పరీక్షలకు వెళ్తే మొత్తం 850 మంది పాసై, 1610 మందిదాకా ఫెయిలైనారన్నమాట. అంటే దాదాపుగా 30 శాతం మంది పాసై 70 శాతంమంది ఫెయిలైనారన్నమాట. అందుకే అసలు కాలేజీలకన్నా ఇప్పుడు ట్యుటోరియల్ కాలేజీలు, ట్యూషన్లు చెప్పుకోవడం చాలామందికి బ్రతుకుతెరువులుగా తయారైనాయి.

' ' '

వెంకటగిరి కాలేజికూడా వయసులో చిన్నదైనా, ప్రభుత్వంనుండి ఏ సదుపాయమూ అందకపోయినా, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులతో సతమతమవుతున్నా, తగిన వసతులులేక తంటాలు పడుతున్నా పరీక్షాఫలితాల విషయంలో ప్రోత్సాహకరంగావుంటూ యూనివర్సిటీలో అగ్రశ్రేణి స్థానాన్ని సంపాదించుకుంటూ వస్తున్నది. ఏదో గట్టి సంకల్పబలంతో సోపానాలు కట్టుకుంటూ పోతున్నది.

వెంకటగిరికాలేజి భవిష్యత్తు అనిశ్చితంగానే వున్నది. ఈ సంవత్సరం బి. ఎస్‌సి. పెట్టేందుకు వీలున్నదా- అనేది యింకా తేలలేదు.

ఇదిట్లావుంటే వెంకటగిరి ఎడ్యుకేషనల్ సొసైటీ పక్షంగా జె. వి. నర్సింహారావు సంకల్పించిన వెంకటగిరితాలూకా "బావులలో బోరింగ్‌లు" పథకం తుది పరిశీలనకు గాను కాథలిక్ రిలీఫ్ సర్వీసెస్‌వారు కొందరు నిపుణులను వెంకటగిరికి పంపుతున్నట్లు మొన్న తంతి వచ్చింది. బహుశా ఈనాటికి కొందరు నిపుణులు వెంకటగిరికి వచ్చి వుండవచ్చు. వారిద్వారా కొంత సాంకేతిక సహాయం అందవచ్చునని ఆశింపబడుతున్నది. చూద్దాం ఏమవుతుందో. బహుశా ఈ నెలాఖరుకు మనమేదైనా వొక కొత్తవార్త వినగలమేమో.

అట్లనే పాదర్ ఫెరరర్‌గారి రాయలసీమ డెవలప్‌మెంట్ ట్రస్ట్ నుండి వెంకటగిరి కాలేజి వారికి కొన్ని సంజ్ఞలు కనవస్తున్నాయి. పాదర్ ఫెరరర్‌గారు కూడా వెంకటగిరి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యకలాపాల పట్ల కొత్త కుతూహలాన్ని ప్రదర్శిస్తున్నట్లు వినికిడిగావుంది. వెంకటగిరి కాలేజినిగూర్చి సమగ్ర వివరాలు పంపమని కోరుతూ ఫెరరర్ నుండి వుత్తరం వచ్చిందట.

వెంకటగిరి కాలేజి ఇట్లా ఆశానిరాశల మధ్య కొట్టుమిట్టాడుతుంటే కాలేజి సూత్రధారి శ్రీ జె. వి. నరసింహారావు వొక కాన్వెంటు వైపు ప్రాథమిక పాఠశాలను యీసంవత్సరంనుండే ప్రారంభిస్తున్నారు. తెలుగుమీడియంలో కాన్వెంటు పద్ధతి స్కూలును పునాదినుండీ నిర్మించ పూనుకున్నారు. అట్లనే ఎడ్యుకేషనల్ సర్వీస్ సొసైటీ మిత్రులు, కాలేజి అధ్యాపకులు కల్సి రేపు 28, 29, 30 తేదీల్లో మూడు రోజులపాటు వెంకటగిరిలో నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రి నేత్రవైద్య నిపుణులు డాక్టరు పి. రఘురామరెడ్డి వగైరాలతో వుచితనేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తమప్రాంతంలోని నేత్రరోగులకు యథోచితంగా తోడ్పడబోతున్నారు. [illegible] రాజకీయాల్లో హైమవేస్తుచేసేదానికన్నా ఇట్లాంటి నిర్మాణ సేవాకార్యక్రమాల్లో నిమగ్నమైవుండడం హర్షణీయమైన విషయమేగదా. వెంకటగిరి కాలేజిద్వారా ఇట్లాంటి వాతావరణ మొకటి అవతరించడం శుభదాయమైన అంశం.

' ' '

మరదాను, నెల్లూరు రిజిస్ట్రారు డి. ఇ. వో. శ్రీ బి. స్వామిదాసుగారు శంకర్‌గ్రహారంలో వొక ఇంగ్లీషు కాన్వెంటును ప్రారంభించారు. ఇంగ్లీషుతోబాటు తెలుగుకూడా నేర్పుతారట.

నెల్లూర్లో రెండుమూడు సంవత్సరాల ఇవతల వీధి వీధికి, గొందె గొందికి బొమ్మన ఇంగ్లీషు కాన్వెంట్లు వెలిశాయి. అర్హతలున్నా, లేకున్నా; అనుభవం వున్నా లేకున్నా కాన్వెంట్లు పెట్టి నడపడమనేది లాభసాటిగా వుండేటట్లుగా కనపడుతున్నదేమో, ట్యుటోరియల్ స్కూళ్ళ లాగే యీ కాన్వెంట్లూ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.

ఇన్ని స్కూళ్ళు వెలసినా తమపిల్లలు సుద్దంగా చదువుకునేందుకు ప్రాథమిక స్థాయిలో సరిఅయిన స్కూళ్లు లేవే అనే గుర్తింపు ఇప్పుడిప్పుడు పలువురు విద్యాధికుల్లో ఏర్పడుతున్నది. ఎవరైనా ముందు కొచ్చి మంచి పద్ధతుల్లో నీట్‌గా స్కూలును నడిపితే బాగుండుననుకునే సమయంలో స్వామిదాసుగారి వంటి అర్హులు, అనుభవజ్ఞులు వొక కాన్వెంటును ప్రారంభించడం ఎంతో వుచితంగావుంది. స్వామిదాసుగారి కాన్వెంటుకు మంచి భవిష్యత్తు వుంటుందనే ఆశిద్దాం. నెలకు ఫీజు పదిరూపాయలట.

వారం....వారం

(3 వ పేజీ తరువాయి)

దేరింది. దానికి మేము స్వాగతం పల్కుతున్నాము. కేవలం జనసమూహపు పార్టీగా ఇండికేట్ కాంగ్రెస్ సంస్థ వుంటుందా లేక కార్యకర్తలపార్టీగా దానిని పునర్నిర్మాణం చేయవలెనా అనే ప్రశ్న వచ్చింది. కార్యకర్తల పార్టీకే మా వోటు!

నిజమాడితే నిష్ఠూరంగదా!

బొంబాయి సమావేశపు తీర్మానాలు బుద్ధి దాటలైనవని పార్టీనాయకులంటే, నాయకులకి పట్టరాని కోపంవచ్చింది. వెళ్ళి, మనంచేసిన మనకార్యాలనుగూర్చి ప్రజల్లో ప్రచారంచేయక, పొద్దస్తమానం ప్రభుత్వపు దోషాలను ఎంచుతారా? అని గద్దించింది.

ఈ పార్టీ బాగుపడవలెనంటే నందా, రామ్, సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, మోహన్ ధారియా, నందిని శతపథి వంటి వారికి కార్యభారం, క్షేత్రంలో మార్గదర్శనం అప్పజెప్పి, ఒక చక్కని పార్టీ సచివాలయాన్ని ఇండికేట్ అధిపతి వీరనారి శ్రీమతి ఇందిరాగాంధి నిర్మాణం చేయవలెను. లేకుంటే బ్యాంక్ నేషనలైజేషన్ కాగానే వచ్చిన జోహార్లే కడపటి జోహార్లవుతవి.

' ' '

అదంతా విచిత్రగాథ, ఇంతవరకూ మనం వర్ణించింది. విస్తారమైన గాథ వింటాం. రెండు సోషలిస్టు పార్టీలు నిజంగానే ఏకమవుతున్నవట!

ఏకమైతే ఎన్నాళ్లుంటవి ఏకంగా?

మనసులు మారకుండా, మనుషులు కలిసి మెలగగలరా?

ఇండికేటుకు సమీపం ప్రజాసోషలిస్టు పార్టీ. సిండికేటుకు సమానమై పోయింది సంయుక్త సోషలిస్టుపార్టీ. కమ్యూనల్, కమ్యూనిస్టుపార్టీలతో పొత్తుగాని సర్దుబాట్లుగాని వద్దని ప్రజా సోషలిస్టుపార్టీ మతం (కేరళ ముస్లింలీగ్‌తో, బొంబాయి శివసేనతో కొన్ని సందర్భాలలో ఈ పార్టీ చేసుకున్న ఒప్పందం అసాధారణ పరిస్థితుల్లో జరిగిందంటారు!) అటువంటి పార్టీలతోగూడా, కాలపరిమితిగల కార్యసాధనకై, ఒప్పందాలు వదిలే తప్పులేదని సంయుక్త సోషలిస్టు పార్టీ అంటుంది. హిందీ 'పిచ్చి' సంయుక్త సోషలిస్టుపార్టీకి జాస్తి. ఆ పిచ్చి ప్రజా సోషలిస్టు పార్టీకి వున్నట్లు కన్పించదు.

ఇతర దేశాలపట్ల రెండుపార్టీలకు ఒకే దృక్పథం కొంతవరకే వున్నది. ఇదా ఇదొక పెద్దఅడ్డంకం కాకపోవచ్చును కల యికను-కాని మిగిలిన భేదాలో?

ఈ రెండుపార్టీలు ఏకంకావాలనే మకోర్కెకాని, అందుకై తమప్రాతిపదికలపై, కార్యక్రమాలపై రెండూ పునర్విచారణ చేయవలసివుంటుంది.

రెండుకాంగ్రెసులు, రెండుసో-పార్టీలు, రెండు క-పార్టీలు ఏకంగావడంకంటె, వీటిలో ఒకటి తనకు దగ్గరైన కార్యక్రమంగల పార్టీలతో కలియడం సులభమనిపిస్తున్నదిగాని ఇవి రెండూ ఒకటి కావడం దుస్తరమనిపిస్తున్నది.

ఒంగోలు

(6 వ పేజీ తరువాయి)

పూసపాడు (పర్చూరు); మిర్జాపేట (తర్లుపాడు); బొప్పలేరు (పొదిలి); మిట్టంపల్లి, ఇసుకత్రిపురవరం, కొలుకుల (ఎర్రగొండపాలెం): ఈపూరుపాలెం, పెదగంజాం (వేటపాలెం); రావర్ల, పమిడిపాడు, కంచర్లగుంట, నాగులపాడు (కొరిశపాడు).

సమితులవారీగా ఏకగ్రీవ ఎన్నికలు జరిగిన పంచాయతీల వివరం యీ క్రింది విధంగా వుంది. (బ్రాకెట్లలోవున్న సంఖ్య సమితిలోవున్న మొత్తం పంచాయతీల సంఖ్య).

ఒంగోలు	(44)— 7
మద్దిపాడు	(59)—12
కొరిశపాడు	(56)—12
పర్చూరు	(42)—10
వేటపాలెం	(29)— 5
సంతమాగులూరు	(47)— 7
గిద్దలూరు	(40)— 8
బేస్తవారపేట	(57)— 4
మార్కాపురం	(40)— 9
ఎర్రగొండపాలెం	(35)— 4
ఉలవపాడు	(43)— 7
కనిగిరి	(49)— 7
వెలిగండ్ల	(56)—13
పొదిలి	(53)—11
తాళ్ళూరు	(39)— 2
కొండపి	(71)—17

పోటీలు - వింతలు

రాచమంచిలో పంచాయతీ ఎన్నికల కోసంగా ఒకపర్చి, ఒక మసీదు నిర్మాణమైనట్లు తెలుస్తున్నది. పోటీ జోరుగా వుందని వేరే చెప్పనక్కరలేదు. జనరల్ ఎలక్షన్ మాదిరిగా జీపులలో అభ్యర్థులు తిరుగుతున్నారు. అట్లనే బ్రాహ్మణ నిడమానూరులో పోటీ బహుతీవ్రంగానే వుందంటున్నారు. ఈ రెండు గ్రామాల్లో వొక్కొక్కచోట లక్షరూపాయలదాకా ఖర్చుకావచ్చునంటున్నారు విజ్ఞులు!

* * *

ఒంగోలుజిల్లాలో పంచాయతీ ఎన్నికల కార్యక్రమం- సమితులవారీగా ఈ క్రింది తేదీల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి: జూన్ 7 తేది సంతమాగులూరు, గిద్దలూరు; 9 తేది పర్చూరు, బేస్తవారపేట, ఉలవపాడు; 11 తేది వేటపాలెం, కొండపి; 13 తేది కొరిశపాడు, మార్కాపురం, కనిగిరి; 15 తేది మద్దిపాడు, ఎర్రగొండపాలెం, వెలిగండ్ల; 17 తేది ఒంగోలు, తర్లుపాడు; 19 తేది పొదిలి; 21 తేది తాళ్ళూరు సమితులకు చెందిన గ్రామాలలో ఎన్నికలు జరుగుతాయి.

* * *

అద్దంకి తాలూకా రేణువకొండలో స్వతంత్ర పార్టీయులు శ్రీ నాగినేని వెంకయ్య నాయుడుగారిని ఏకగ్రీవంగా ప్రతి వార్డులో మా స్వతంత్రపార్టీయులే ఎన్నుకోబడ్డారు.

అన్నం

ఆకలి....

ఆకలి....

అన్నంకావాలి....

అన్నంకావాలి...

లేదు.

అన్నంకావాలి.

లేదు.

ఆకలి. అన్నంకావాలి.

చెప్పేది వినిపించటంలా?

ఆకలి.

నీకే చెప్పేది. వినిపించటంలా?

అదే నేనూ అడుగుతున్నాను. మీకు వినిపించటంలా? ఆకలి, అన్నంకావాలి.

లేదు.

ఎందుకులేదు?

లేదు అంతే.

పెట్టేందుకు బుద్ధిపుట్టటంలేదు. అంతేనా. ఏమిటా? అదన్నవసంగం?

ఆకలిమంట.

రావొద్దు నావెంట.

నాకు అన్నం పూటకే పెట్టొద్దు. పని చూపండి చేస్తాను.

శ్రీ గిద్దలూరు గోపాలరావు

పనిగూడాలేదు.

చెయ్యడానికి పనిలేదు. పుద్యోగంలేదు. తినడానికి తిండిలేదు. ఎందుకులేదు? దేశానికి కరువొచ్చిందా? పంటలు పండటం లేదా?...... నదీజలాల మార్గాలు మార్చి కోట్లు వెచ్చించి ప్రాజెక్టులు నిర్మిస్తున్నారే! బంజరుభూములెన్నో సాగుకుతెస్తున్నారే! ఒకరితో ఒకరు పోటీపడి రసాయనిక ఎరువులు వాడి అధిక పంటలు పండిస్తున్నారే! ఈ పంటంతా ఏమవుతూవుంది? ఎక్కడ దాగుతూ వుంది? ఎవరు తింటూ వున్నారు?... దేశంలో అందరికీ చాలినంత తిండి వుందని సర్కారు లెక్కలు చెప్తుంటాయి. బస్తీలలో పేవుమెంట్లమీద, మురికివాడల్లో కాపురాలు చేసేవారికి రోజులతరబడి అన్నంలేదు. వీరి విషయమేమిటి? వీళ్ళంతా మనుషులుకాదా? వీరు జనాభా లెక్కల్లో దాకలా పడలేదా?

ఆకలి.

అన్నంకావాలి.

లేదు.

లేదు.

నారాయణ అన్నంతిని మూడు రోజులైంది. గత సంవత్సరంగా అతని పరిస్థితి మరీ ఘోరమైంది. అన్నంతిన్నరోజులకంటె పస్తులున్న రోజులే ఎక్కువ.

నారాయణ చిన్నవుద్యోగం చేస్తూవుండేవాడు. ఖాళీలులేవని, పుద్యోగంలో చేరిన సంవత్సరంతర్వాత తొలగించారు. నిరుద్యోగం ఎదురైంది. వుద్యోగంకోసం తిరగని ఆఫీసులేదు. వెతకని పూరులేదు. ఎక్కడకుపోయినా వుద్యోగం లేదు. ఎవరిని అడిగినా పనిచూపలేదు.....

అన్నంలేదు. ఆకలవుతూవుంది.

నారాయణ పరిస్థితులు మరీ విషమించాయి. తాను పస్తులుండవచ్చుగాక తనతో గూడా తనభార్య పార్వతి. ఆమెను హాయిగా సుఖపెట్టాలని వివాహమాడాడు. కాని యీనాడు పస్తైవన్నము పెట్టలేకున్నాడు. నారాయణ హృదయం రోదించింది.

తన పరిసరాల్లో తనలాగే అన్నంకోసం అలమటించేవారు కనుపించారు. వారిలో కొందరు ఆకలిబాధ పడలేక కేవలం అన్నంకోసం నీచకార్యాలకు పాల్పడ్డారు. దుర్మార్గాలకు దారులు వెతికారు.

ఒకతను జేబులుకొట్టాడు. మరొకతను ఖూనీలుచేశాడు. ఒక యువతి తన శరీరాన్ని అమ్ముతుంది. ఇంకా యిలాంటివి ఎన్నో!

మనిషి అవసరాలలో "అన్నం"- ఎంత ముఖ్యమైన అవసరమో, ఆ అవసరాన్ని తీర్చుకునేందుకు మనిషి ఎన్నిరకాల మార్గాలు అన్వేషిస్తాడో, నారాయణకు యీనాడు అర్థమైంది.

ఆ మార్గాలన్నీ ఆలోచించాడు నారాయణ. కాని ఆ మార్గాలు అనుసరించలేకపోయ్యాడు... పుద్యోగంకాని, పనిగాని యిక దిక్కుతాయన్న ఆశ పోయింది.

నారాయణ పరిస్థితి మరీ విషమించింది. వున్న పూరిపాకవదలి పేవుమెంటుమీద కాపురం పెట్టాడు. కడుపులో ఆకలి మంటలు రేపుతూ రోజులు సాగిపోతున్నాయి.

తన భార్యకోసం ఎక్కడైనా పిడికెడన్నము సంపాదించాలని బయలుదేరాడు నారాయణ. కొంతదూరం నడిచి రోడ్డు మలుపుతిరిగాడు. ఒక హోటల్లోనుంచి పుడ్డాకులు తెచ్చి వీధిలో వున్న "డస్టు బిన్"లో పడెయ్యటం చూచాడు. ఆకులన్నీ వెతికితే కొంచమైనా అన్నం దిక్కకపోదని ఆ వైపుకు నడిచాడు. ఇంతలో నలుగురు పసిపిల్లలు ఆ ఆకులు తలా నాలుగు పంచుకొని అందులో మిగిలివున్న అన్నం మెతుకులు తినటం చూచాడు. ఆ పసిబిడ్డలనోరు కొట్టడం అతనికి మనస్కరించలేదు. ముందుకు నడిచాడు.... ఎక్కెక్కడో తిరిగాడు. అన్నం దిక్కలేదు. తూలిపోతున్న శరీరంతో తన విశాలభవనమైన పేవుమెంటు దగ్గరకొచ్చాడు. పార్వతి అస్థిపంజరంలా గోడకానుకొని వాలిపోయి కూర్చొనివుంది.

నారాయణ ఆమె ముఖం చూడలేకపోయాడు. అతనిమీద ఎన్నో ఆశలు పెట్టుకొని వివాహం చేసుకుందో. ఈ నాడు నిరాశతో తినడానికి తిండిలేక,వుండేందుకు కొంపలేక పేవుమెంటుమీద కాలంగడపవలసివచ్చింది. నారాయణ దిగులుతో ఆమెకు కొంతదూరంలో కూర్చున్నాడు తలవంచుకొని.

ఒకప్పుడు పార్వతి ఎలావుండేది! నారాయణ చిన్న పుద్యోగం చేస్తూ వుండే రోజుల్లో పెండ్లిచూపులకని పార్వతి ఇంటికి వెళ్ళాడు. ఆమెను చక్కగా అలంకరించి అతనిముందు కూర్చోపెట్టారు. బంగారు రంగు కంచిపట్టుచీర, అదే రంగు రాకెట్టులో పార్వతి బంగారు రంగు ముఖం మెరిసిపోయింది. ఆమె సిగ్గుతో తలవంచుకొనివుంటె ఎవరో వచ్చి ఆమె ముఖం పైకెత్తారు. అప్పుడు ఆమె సిగ్గుతో నవ్వింది. ఆమె నవ్వితే ఆ బుగ్గలు సొట్టలుపడ్డాయి. తెల్లని, మన్నని ఆ బుగ్గలమీది సొట్టలు అతన్ని ఆకర్షించాయి. ఆ సొట్టబుగ్గల సౌందర్యం చూచి అతని మనస్సు మూర్ఛపోయింది. సొట్టబుగ్గలంటె అతనికెంతో యిష్టం. అందువల్ల ఆమెను వివాహం చేసుకున్నాడు... ఏదో ఒక నెపంతో ఆమెను నవ్వించేవాడు. ఆ సొట్టబుగ్గలను అలాగే చూస్తూవుండేవాడు.

"అబ్బ, అలాగే చూడకండి నాకు సిగ్గేస్తూవుంది"- అనేది పార్వతి.

"అలాగే చూడాలనిపిస్తూవుంది. ఆ బుగ్గల సొట్టలో నీ యౌవ్వనము, సిగ్గేమో ఝంకారం చేస్తూవుంది. అది నాసొత్తు"- అంటూ ఆ సొట్టబుగ్గలను గట్టిగా ముద్దాడేవాడు నారాయణ.

ఆ సొట్టబుగ్గలు యీనాడు లేవు. కన్నుల్లో ఆ యువ్వనపు మత్తు యీనాడు కనుపించలేదు. ఆకలి వాటిని హరించింది. ఆమెను భయంకరంగా తయారుచేసింది.

"అన్నం"- వుంటె ఆనందముంది. ఆనందముంది. అన్నంవుంటె ఆడగలం, పాడగలం అన్నిపనులు చెయ్యగలం. అన్నానికి ఎంత విలువుంది! నారాయణ అమాయకంగా ఏదేదో ఆలోచించాడు.

—కొరవ 10 వ పేజీలో

ప్రశ్నోత్తర రావళి

ఖాదర్ హుస్సేన్ — కావలి

ప్ర: "...ఇందిరమ్మ ఆశయాల మరో ప్రపంచం..." అని శ్రీశ్రీ కలం రాస్తే ఆ విద్యార్థినాయకులు పెదాలు కదిలించారు. కాని ఇందిరమ్మ ఆశయాలు నాకు ఆ మరోప్రపంచంలో ఎక్కడా కనపడలేదు! ఏమిటో ఆ ఆశయాలు?

జ: అదో స్టంట్! 'మరోప్రపంచం' లో నాకు కనుపించిన ఆశయాలు—నక్సలైట్లవే!

ప్ర: మీ చిత్రపరిశ్రమలో విమర్శలకున్న ప్రత్యేకత పొగడ్తలకుగాని, వాస్తవ సమీక్షలకుగాని లేకపోతున్నది, పైగా విమర్శకుడిపేరే గుర్తింపబడుతున్నది. ఎన్నోవిమర్శలకు తావైన చిత్ర పరిశ్రమను మీరంతగా విమర్శ చేయకుండా వదిలెయ్యటం న్యాయంగా వుందంటారా?

జ: చిత్రపరిశ్రమను విమర్శించి విమర్శించి నా కలంపాళీ అరిగిపోయింది. ఇప్పడిది కొత్తకలం బాబూ!

టి. కృష్ణమూర్తి — తెట్టు

ప్ర: చాణుక్య శపథం అనేచిత్రం ఎప్పుడో రిలీజ్ అవుతుందని అన్నారు. అసలు షూటింగు జరుగుతుందా? లేదా?

జ: ఇంకా షూటింగ్ ప్రారంభంకాలేదు.

మధుసూదనరెడ్డి — సౌత్ మోపూరు

ప్ర: ఎన్. టి. రామారావుగారు, ఎ. నాగేశ్వరరావుగారు ఇద్దరు కలిసి 'దేశభక్తులు' అను సినిమా తీయుచున్నారా లేదా!

జ: అది ఏప్రిల్‌ఫూల్ న్యూస్!

పి. నారాయణరెడ్డి — పుత్తేడు

ప్ర: 'ఊర్వశి' అవార్డుపొందిన నటి శ్రీమతి శారద ఎన్. టి. ఆర్. తో ఇప్పటివరకు నటించలేదు కదండి. ఇప్పుడు ఏ పిక్చర్‌లోనైనా నటిస్తుందా?

జ: అది అసంభవమేమీ కాదుకాని—యిప్పట్లో ఏమీలేదు.

వి. ప్రకాష్‌రావు — సూళ్ళూరుపేట

ప్ర: ఏ. వి. ఎమ్. వారి కోడలు దిద్దిన కాపురం '200' వ చిత్రంగా ప్రకటించినారు. అది ఇంకను షూటింగు కార్యక్రమం పూర్తికాలేదుకదా! విడుదల సిద్ధంగావున్న ఎ. వి. ఎం. వారి 'చిట్టిచెల్లెలు' 200 వ చిత్రంగా ఎందుకు పరిగణించకూడదు? అందులోనికిటుకు తెలుపుతారా?

జ: 'చిట్టిచెల్లెలు' 199 వ చిత్రం కావచ్చు. స్వంతచిత్రమే 200 వ చిత్రం కావాలని అనుకుంటటం నేరమా?

సి. రోసిరెడ్డి — ముత్తుకూరు

ప్ర: పి. లీల, జిక్కి, సుశీల ముగ్గురు అక్కచెల్లెండ్రేనా?

జ: కాదు.

పి. శ్రీనివాసులు — మెట్టు

ప్ర: 'ఎంగమామ' కు తెలుగులో డైరెక్టరెవరు? హీరో, హీరోయిన్సు ఎవరు?

జ: ఆ చిత్రం యింకా ప్రారంభంకాలేదు-నాగేశ్వరరావు హీరో అని అంటున్నారు.

జి. కె. రావు — ఎస్. కొండ

ప్ర: ఒకనాడు సినీనటుడు శ్రీ రమణమూర్తిగారు, యీనాడు చిత్రాలలో మచ్చుకైనా కానరావడంలేదు? విధి వైపరీత్యమా?

జ: అంతేమరి!

ఎన్. వి. శేషయ్య — గూడూరు

ప్ర: మిస్టర్ రావుగారు సుడిగుండాలు, మరోప్రపంచము చిత్రములపై మీ అభిప్రాయమును తెలుపుతారా?

జ: 'సుడిగుండాలు' చిత్రంలో చెప్పదల్చుకున్న పాయింట్‌ను సూటిగాచెప్పారు. 'మరోప్రపంచం' లో ఏం చెప్పదల్చుకున్నారో, ఏం చెప్పారో అగమ్యగోచరం.

ఐ. డి. రెడ్డి — బుచ్చిరెడ్డిపాళెం

ప్ర: నాగేశ్వరరావు విగ్గు పెట్టుకోకుండా ఏ చిత్రములోనైనా నటించాడా?

జ: లేదు.

టి. కె. యం. — నెల్లూరు

ప్ర: ఏమండీ! సావిత్రిగారు లావు తగ్గడానికి ఏంచేసింది?

జ: తెనె త్రాగింది.. బీచ్‌లో పరుగెత్తింది.. గుర్రమెక్కింది...

డి. చంద్రశేఖరరెడ్డి — చింతోపు

ప్ర: ఏమండీ! సువర్ణసుందరి సినిమాలో జయంతుడు (ఎ. నాగేశ్వరరావు) పిల్లనగ్రోవితో సర్పమును కొట్టగా అది నాగకన్యగా మారిపోయి శాపం పెట్టుంది. ఆ నాగకన్యగా మారిన యువతి కాంచన అని మా స్నేహితుడు కాదని నేను. మీరు ఎవరితో ఏకీభవిస్తారు?

జ: ఈనాటి కాంచనే! ఆనాటి వసుంధర.

పి. రాధాక్రిష్ణారెడ్డి — కె. పాళెం

ప్ర: 'మనుషులు మారాలి' చిత్రాన్ని ఉత్తమంగా డైరెక్టుచేసిన వి. మధుసూదనరావును ఉత్తమ దర్శకుడుగా ఎన్నికచేయక, బుద్ధిమంతుడులో ఏమీ దర్శకత్వ ప్రతిభచూపని 'బాపు'ని ఎన్నికచేయడం కారణం?

జ: 'మనుషులు మారాలి' చిత్రానికి ఒరిజినల్ చిత్రం మళయాళం వుందికాబట్టి మధుసూదనరావు కేవలం కాపీచేశాడు. అందులో ఆయన ఘనతలేదు. 'బుద్ధిమంతుడు' ఒరిజినల్ చిత్రం కాబట్టి—అది బాపు ప్రతిభ కాబట్టి ఆతన్ని ఎన్నుకోటంలో తప్పేముంది?

ప్రశ్నోత్తరాలు

పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపండి

కొలను బ్రహ్మానందరావు,
7-నాగేశ్వరరావు రోడ్డు,
టి. నగర్, మద్రాసు 17.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

విజయవాడ సబ్‌కోర్టులో

A1 O.S. 146 of 63 E P. 56 of 66

ఢిక్రీదారు —ఇ. జో.

శ్రీరామాంజనేయ రైస్ అండ్ ఆయిల్ మిల్లు కంట్రాక్టర్సు కంపెనీ వగైరాలు

—జెడ్జిమెంటుడెట్టర్సు.

ఈ దిగువ షెడ్యూలుదాఖలా 2,3 ప్రతివాదులు శ్రీ రామినేని నరసింహారావు, 3. వలసాని సత్యనారాయణల తాలూకు స్థిరాస్థిని 22-6-70 తేది హైకోర్టువారి యెదుట ఉదయం 11 గం. లగాయతు బహిరంగవేలం వేయబడును.

షెడ్యూలు కృష్ణా డి॥ వుయ్యూరు సబ్ డి॥ యిలాకా కుమ్మమూరు గ్రామంలోని హైకోర్టుక్రింద జప్తుకాబడి వేలంకాబోవు స్థిరాస్థి వివరం: (1) రీసర్వే నెం. 151 2 యం 7-20 ట్లు కు హద్దులు: [తూ] రామినేని నరసింహారావు [ద] డొంక [ప] మైనేని వెంకటనరసయ్య వగైరాలభూమి [ఉ] రామినేని చంద్రావతమ్మ భూమి యీ హద్దులమధ్య యం 7-20 ట్లు మాగాణి భూమి. వాడికిమ్మతు రూ. 20,000 లు. 2. రి. సర్వే నె 143/2 రు యం 3-16 ట్లు భూమికి హద్దులు: [తూ-ద] వంటబోదె [ప] రామినేని నరసింహారావు వగైరాలు [ఉ] రామినేని చంద్రావతమ్మ: సూరపనేని శ్రీనివాసరావుగార్ల భూమి ఈహద్దులమధ్య ఎ 3-16 ట్లు మాగాణిభూమి వాడికిమ్మతు రూ. 10,000 లు. 3. రీసర్వే నెం. 154/3 యం 1-59 ట్లు భూమికి హద్దులు: [తూ] చెరుకూరి వెంకమ్మ [ద] మూకిపాళె పీరాస్వామి [ప] వంటబోదె [ఉ] సూరపనేని లక్ష్మీనారాయణ యీ హద్దులమధ్య యం 1-59 ట్లు మాగాణిభూమి వాడికిమ్మతు రూ 4000 లు, ఈఆస్తిమీదగల 3 తనఖా బాకీలు తీరిపోయినట్లు తెలిసినందున వాటిని లోబడవనవసరంలేదు. మిగతా వివరములు వేలంకాలమందు వేలం ఆఫీసరుగారివల్ల తెలుసుకోవలెను.

—డి.ఆర్.యస్. పూర్ణచంద్రరావు, ఢిక్రీహోల్డరు అడ్వకేటు.

పసిరికలు_

_కామెర్లు

భయపడపనిలేదు

డాక్టర్ సి. రామయ్యంగార్

రంగనాయకులపేట - నెల్లూరు.

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో మహిళలు

ఆరోగ్య సౌభాగ్యములకు ఆధారపడునది

లోధ్ర

60 సంవత్సరముల పైగా ప్రసిద్ధినొందినది





కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

ఏజెంట్లు:

సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

విజయవాడ-సికింద్రాబాదు-గుంటూరు-అరహంపురం-నెల్లూరు

WANTED

TEACHERS

WANTED for Childrens' Model Elementary School, Venkatagiri Town, Nellore District.

(1) One Anglo Indian Secondary Grade Trained Teacher with Experience in Convent.

(2) One Secondary Grade Trained Teacher (Only Women need apply) Before 10th of this month to:

J. V. Narasimha Rao,
President, Educational Service Society,
VENKATAGIRI TOWN.



తలనొప్పులు
తొలగిపోతుంది
అదిగో
అమృతాంజనము

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ లిమిటెడ్

*** లోకవృత్తం ***

(3 వ పేజీకొరవ)

సిరిమావో జాతీయం చేస్తుంది. ఎనిమిది విదేశీబ్యాంకులను జాతీయం చేస్తుంది; అందులో రెండు భారతీయులవి; ఒకటి పాక్ సీమకు చెందినది.

మన దేశంలో పెద్ద స్వదేశీ బ్యాంకులను జాతీయం చేశారు. విదేశీ బ్యాంకులను కూడా జాతీయం చేయవలసిందని పోటీ పార్టీవారు కోరినారు. వారి కోరిక సింహళంలో నెరవేరింది!

బియ్యంధర పెరిగి పాతప్రభుత్వం పడిపోయింది– ముఖ్యంగా! ధరవరలను అదుపులో సిరిమావో ప్రభుత్వం వుంచగలదా?

. . .

సింహళం నుంచి వచ్చినవార్త మనకు ఆహ్లాదాన్ని కలిగిస్తే మన పక్కలో బల్లెంగా వున్న పాకిస్తాన్ నుంచి వచ్చేవార్త విషాదకరంగా వున్నది. తూర్పు పాకిస్తాన్‌లో (తూర్పు బంగాళం) ముజీబురరహమన్ అనే దేశభక్తుని పలుకుబడి హెచ్చింది. రాబోయే ఎన్నికలలో అతణ్ణి అక్కడ మిగిలివుంటే హిందువులు బలపరుస్తారని తెలుసుకున్న పరమత సేమవారు తమ ఏజంట్లద్వారా తూర్పున అల్లరులు లేవదీశారు. తత్ఫలితంగా రోజుకు రెండువేల మంది వంతున హిందువులు పశ్చిమ బంగాళంలోకి తరలివస్తున్నారు– శరణార్థులై. ఈ వంక్తులందే టప్పటికి తూర్పు పాకిస్తాన్‌లో ఒక్క హిందువుకూడా వుండడేమో? లోగడ క్రయిస్తవులు, బౌద్ధులు ఈ బాధ ననుభవించారు. పరమత పాకిస్తాన్‌లో ముస్లిమేతరులు లేనే లేరని చెప్పవచ్చును. (అట్లే భారత పంజాబ్‌లో ముస్లిములుకూడా మృగ్యమే ననుకోండి).

ఇటువంటప్పుడు భారత దేశంలోని ముస్లిములకు చెందిన వివిధ తరగతుల నాయకులు ఇతర భారతీయులతో కలిసి ఇదేమన్యాయమని ఆక్రందిస్తే, దాని ప్రభావం ఎట్లావుంటుందో గమనించండి. ఆ విధంగా ముస్లిములకు బోధించే గఫర్ ఖాన్ గాంధీ వంటి నాయకుడులేడు. ఆ విధంగా జరిగితే అహ్మదాబాదులు, భివాండీలు (అసహ్యకరమైన, దారుణమైన, మహాఘోరమైన దుస్సంఘటనలు) జరగకుండా నివారించడానికి ఎక్కువగా అవకాశం వుంటుందేమోనని భావిస్తున్నాము.

ప్రజల మనస్సులో హిందూ–ముస్లిం భేదం వుండరాదు. బాధ ఎవరికి గలిగినా ఆవేదన కలగవలెను. సహజీవనమనండి, లౌకిక సంస్కృతి అనండి, లౌకిక దేశ వాసమనండి, పురాతనమైన పరంపర అనండి– ఏ పేరైనా పెట్టండి– దీనికంతటా అర్థం మనం మానవులమై ఆలోచించవలెగాని హిందువుగా–ముస్లింగా ఆలోచించరాదు.

. . .

ఒక విషాదకరమైన సంఘటనపై ఇంత చర్చ జరిగింది. ఇప్పుడొక శుభవార్త విందాం. అనేక దేశాలు కలిసిన ఒక కూటం మన ప్లాన్ నడవడానికి గొప్ప సాయం చేస్తానన్నది. ఢిల్లీలో ఆనంద సాగరం ప్రత్యక్షమైనదట ఆవార్త అందగానే!

పరాధీనమైన జీవనం మనకు సాధారణమై పోయిందనే చింత ఎవ్వరికీ గల్గడం లేదు. మన ప్లానింగ్‌లో నాల్గవ ప్రణాళిక లోని అయిదేండ్లకు కలిపి అయిదువేల మిలియన్ల డాలర్ల సాయాన్ని అపేక్షించారు. అపేక్షించిందంతా రాకున్నా, చాలభాగం దొరుకుతుందనే ఆశ చిగిర్చింది. 1970–71 లో 825 కోట్ల రూపాయల మొత్తం లభ్యమవుతుంది. ఇందులో కొంతభాగం రుణవిమోచనకాలభ్యాన్ని కలుగజేస్తుంది.

అకూటంలోని దేశాలేవంటే:- ఆస్ట్రియా, బెల్జియం, హాలండ్, డెన్మార్క్, స్వీడెన్, ఫ్రాన్స్, పశ్చిమజర్మనీ, ఇటలీ, కెనడా, అమెరికా, జపాన్. ఈ కూటపు సమావేశానికి (ఇది గతవారంలో పారిస్ నగరంలో జరిగింది) నార్వే ఒక పరిశీలకుణ్ణి పంపింది. అంతర్జాతీయ ద్రవ్యనిధి, అర్థిక, అభివృద్ధి పథకాల సమన్వయ సమితి చెరొక పరిశీలకుణ్ణి పంపించినవి.

ఈ విధంగా మన ప్లానింగ్ ఈ రాజ్యాలపైనా, ఇంకా రష్యా తదితర రాజ్యాలపైనా ఆధారపడి నడుస్తున్నందున ప్రపంచ సమస్యల చర్చలో మనం ఇరకాటంలో పడిపోతున్నాము. కాదంటారా?

విద్యానికి పోయినా బిగువు తప్పదన్నట్లుగానే ఇంతవరకు నెట్టుకవస్తున్నాము.

కాని అసలి బిచ్చమెత్తకుండా, ఈ కల్తీ-స్వదేశీమాయలో పడకుండా, స్వయం శక్తిపై ఆధారపడివుంటూ మన ఆత్మాభిమానాన్ని పెంచే ప్లానింగ్ ఎవరూ సూచించలేరా?

పరాయివారి సొమ్ము అప్పుతెచ్చి వాడి దేశాన్ని దివాలా తీయించవద్దని రాజాజీ నకారాత్మకంగా అన్నాడేగాని పరాధీనం గాని ప్లానింగ్ నమూనా ఆయన మనకివ్వలేదు. మసానీ ఒక పర్యాయం లోక్‌సభ ప్రసంగంలో కాబోలు మేము సూచించిన దిశలో ఒక ప్రస్తావన చేశాడు కాని అదీ అసంపూర్ణమే.

ఐతే మన ప్రభువులు సెలవివ్వడంలో, త్వరలో విదేశీసాయాన్ని మానుకునే గమ్యం తమకున్నదట. అహోరం పైనుంచి వచ్చినా, ఉత్తరోత్తరా ఆ దిగుమతి మాన్పించడానికే పథకం వేస్తూ వుంటారు ప్రభువులు! అట్లే ఈ ద్రవ్య సాయంలో నూ (ద్రవ్యం అంటే ఎక్కువ భాగం సరుకులనుకోండి. సరుకుల కొనుగోలుకే ఈ అరువు సాయం ఎక్కువగా ఇచ్చేది) చేయదలచినారు మన ప్రభువులు!

అంతా కలిసి దేశాన్ని అర్థికంగా ఎక్కడికి తీసుక వెళ్లుతున్నారో?

అమెరికా, యూరప్, రష్యా రుమేనియా, యుగొస్లావియా, హంగరీ, జెక్ సీమ వగైరాలవల్ల కావలసిన కొద్దిపాటి సాయం వీలైతే పొందవచ్చును, తప్పులేదు. కాని, నీ ప్లానింగే వారి సాయంపై, భూరి విరాళాలుగావు అరువులపై ఆధారపడి వుంటే, ప్రపంచ సమస్యల చర్చలందు నీవు పలికే ధర్మపన్నాలకు విలువెంత?

రైతులోకం

(4 వ పేజీకొరవ)

వాటిని ఏర్పాటుచేసే పద్ధతి, వాటివల్లవచ్చే లాభాలనుగురించికూడా చెబుతారు.

కార్యకర్తలకు చర్మామండలంలు చేయవలసిన పనులనుగురించి, వ్యవసాయానికి పనికివచ్చే అన్ని పరికరాలనుగురించి, వాటిని వాడే విధానాలగురించి చెబుతారు. వివిధరకాల ఎరువులు, వాటినివేసే విధానాలు, పైర్లకు అవసరమయ్యే ముఖ్యమైన ఆహారాలూ, వాటిలోటువల్లవచ్చే రోగాలూ వంటివిషయాలగురించికూడా తెలుపుతారు. ఇంతేకాకుండా హెచ్చువంగడాల సాగును గురించిన చలనచిత్రాలను ప్రదర్శిస్తారు. వాళ్ళను పొలాల్లోకి తీసుకవెళ్ళి మేలు పద్ధతులను ఎలాఅవలంబించాలో ప్రత్యక్షంగా చూపిస్తారు.

ఇలాగే మహిళా కార్యకర్తలకుకూడా శిక్షణయిస్తారు. వారికి వ్యవసాయంగురించి కొద్దిగా చెబుతారు. వారికి పెరటితోట పెంపకం, పశుపోషణ, కోళ్ళపెంపకం పోషణ విషయాలలో శిక్షణనిస్తారు. వారు ఎదుర్కొనే సమస్యలనుకూడా చర్చలద్వారా పరిష్కరిస్తారు.

ఆవిషయానికొస్తే యువరైతులుకూడా ఎవరికీ వెనుతీయరు. మేలు వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవడానికి వారు తమ తమ తలిదండ్రులకంటే హెచ్చు వుత్సాహం చూపుతారు. ఇలాటి యువరైతులకు మూడునెలలు శిక్షణయిస్తారు. ఈ మూడు నెలల్లోనూ వారు మందులు చల్లడం, మట్టి మచ్చులంతీయడం, అంతరకృషి చేయడం పెరిగిన పైరుమీద ఎరువులు చల్లడం వంటివి నేర్చుకుంటారు.

ఈపద్ధతులను వారు చాలాశ్రద్ధతో నేర్చుకుని, శిక్షణఅయినతర్వాత తమతమ పొలాల్లో అపద్ధతులను అమలులో పెడతారు. ఈవిధంగా వారు తమ తల్లితండ్రులకు ఎంతగానో తోడ్పడుతారు.

ఇట్టి శిక్షణవల్ల రైతులకు క్రొత్తచూపు వచ్చింది, క్రొత్తమార్గాలు కానవచ్చాయి. వారు ఈమార్గాలమీదుగా ముమ్ముందుకు పోయేందుకు కృతనిశ్చయులైయున్నారు.

—— (యస్. ఐ. యు)

కథ

(9వ పేజీ కొరవ)

పార్వతి దగ్గరకెళ్ళి ఆమెను పలుకరించాడు. ఆమె పలుకలేదు. ఆమెను కదిలించాడు. ఆమె దవాలున క్రిందపడిపోయింది.

పార్వతికి ఇక అన్నం అవసరంలేదు....

పెద్దగా ఏడవాలనిపించింది నారాయణకు. ఏడ్చేందుకుగూడా అతనిలో శక్తిలేదు. పార్వతి చావుకు సానుభూతిగా కన్నీరు కారుస్తామన్నా అతని కన్నుల్లో చెమ్మలేదు.

పార్వతి చచ్చిపోయింది. కాదు చంపేశారు. తిండిదొంగలు, స్వార్థపరులు పార్వతిని చంపేశారు. సప్త సముద్రాలు యీదుకొని వచ్చిన దేవకన్యలాంటి పార్వతి యీ స్వతంత్ర భారతదేశంలో అన్నంలేక ఒక పేవుమెంటుమీద దుమ్ము దుమారంలోపడి చచ్చిపోయింది. ఇలాంటి దిక్కులేని చావు ఎందుకు చావాలి! పార్వతి పదవులకోసం ప్రాకులాడిందా మేడలు మిద్దెలు కావాలన్నదా? పార్టీలు పెంచి విప్లవం రేపి దేశాన్ని నాశనం చెయ్యాలనుకుందా? తన భర్తతో పస్తైనన్నంతిని ఒక సామాన్య జీవితం గడిపేందుకుగూడా సదుపాయం లేని యీ స్వతంత్రమెందుకు?– నారాయణ మనస్సు విప్లవాత్మకంగా రోదించింది. ఇదంతా ఆలకించేవాడేడీ?

ప్రజామంత్రులకు, ప్రజానాయకులకు ఒక్కపూట తిన్నది అరగక నస్తిచేస్తే అనేక ముఖ్యవార్తగా ప్రకటించే పత్రికలు, అన్నంలేక అనాథచావుకు గురైన పార్వతినిగూర్చి ఏ పత్రికా వ్రాయలేదు.

పార్వతి శవాన్ని అక్కడే వదిలేసి కాళ్ళీడ్చుకుంటూ రోడ్డువెంట నడిచాడు నారాయణ. కాళ్లు తడబడుతున్నాయి. శరీరం తూలిపోతావుంది.

ఒక పార్కుప్రక్కన కూర్చున్నాడు. అక్కడ జనం అలజడి ఎక్కువగావుంది. అక్కడ మైదానంలో ఏదో గొప్పసభ జరగబోతావుంది. క్రింద ఒక కాగితం పడివుంటె తీసుకొని చూచాడు.

ఎవరో ఒకతను తన పొలంలో అధిక పంట పండించాడట. ఎకరాకు పిడుపుట్లు వరిధాన్యం పండించాడట. ఆ కృషి పండితుణ్ణి పత్రికలు, ఆకాశవాణి, ఆకాశానికెత్తి పొగిడాయి. అతనిఫోటోలు పత్రికలో పెద్దఎత్తున ప్రచురించాయి. అతనికి ఆలిండియా సత్కారం జరిగింది. ప్రభుత్వ బహుమతి లభించింది. అతని మెడనిండా పూలమాలలు. అతనికి ప్రతిచోటా సన్మానాలు.

నారాయణ నాయన అంటుండేవాడు. సంవత్సరానికి ఒకపంటతో ఎకరాకు ఒకపుట్టి ధాన్యం పండేటప్పుడు అందరికీ చాలినంత తిండివుండేది. ఇప్పుడు పంపత్సరానికి మూడు పంటలు పండిస్తున్నారు. ఎకరాకు పిడుపుట్లు పండిస్తున్నారు. అయినా అందరికీ అన్నంలేదు... అందరికీ అన్నంలేదు.

అక్కడజరిగే సన్మానసభలోని మాటలు లౌడుస్పీకరుగుండా వినొస్తున్నాయి.

''ఎకరాకు పిడుపుట్లు ధాన్యం పండించిన కృషీవలునికి– జిందాబాద్''– అంటున్నారు.

పేవుమెంట్లమీద పడివున్న అన్నంలేని జనమంతా ఆకలితో ఆ నినాదాలు వింటున్నారు. ఇక మాకు గూడా అన్నం దొరుకుతుందనుకున్నారు.

''ఎకరాకు పిడుపుట్లు పంట.''

అది వినేకొద్దీ నారాయణకు ఆకలి ఎక్కువైంది.

ఆకలి–

అన్నం కావాలి.

''ఎకరాకు పిడుపుట్లు పంట''

ఆకలి–

అన్నంకావాలి... అన్నంకావాలి.

నారాయణ స్వరం చాలా సిరసించిపోయింది. నేలమీదకు ఒరిగిపోయాడు.

పంచాంగం

జ్యేష్ఠమాసము

జూన్ 5 తేది మొదలు జులై 3 తేది వరకు జ్యేష్ఠమాసము.

మృగశిరకార్తె

జూన్ 8 తేది ఉదయం 9–08 గంటలకు మృగశిరకార్తె ప్రవేశం. పూర్ణజల, ఖండవృష్టి.

వివాహముహూర్తములు

జూన్ 7, 8, 10 తేదీలు ముహూర్తములు.

జూన్‌నెల తిథులు

6	శని	విదియ	ఉ	8–25 గం.
7	ఆది	తదియ	ఉ	9–42 గం.
8	సోమ	చవితి	ఉ	10–15 గం.
9	మంగళ	పంచమి	మ	12–59 గం.
10	బుధ	షష్ఠి	మ	2–48 గం.
		,,	,,	శూన్యతిథి
11	గురు	సప్తమి	సా	4–33 గం.
12	శుక్ర	అష్టమి	సా	6–09 గం.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

వెంకటగిరి పంచాయితీసమితి

టెండరు నోటీసు

E I. 918/70

నెల్లూరుజిల్లా, వెంకటగిరి పంచాయితీ సమితిలోని ప్రాథమిక పాఠశాలలకు యీ దిగువనుదహరించిన మేజాబల్లలు, కుర్చీలు, నేలపలకలు, గడియారములు సరఫరా చేయుటకు తే 23–6–70 ది ఉదయము 11 గంటలకు సీలువేసిన టెండర్లు పంచాయితి సమితి కార్యాలయములో డ్రాపు చెవలప్‌మెంటు ఆఫీసరుగారికేగాని, వారి అనుమతి పొందినవారికేగాని, స్వీకరించబడును. నిర్ణీత ధరావత్తు చెల్లించి టెండరు దాఖలు చేయవలెయును. ఇతరవివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును. సదరు వస్తువులు, సమితి ఆఫీసులో యివ్వవలెను. టెండర్లు 23–6–70 సా॥ 4 గం॥ తెరవబడును.

వివరములు	మొత్తం	ధరావత్తు
1. మేజా బల్లలు 80 2. కుర్చీలు 80 3. నేలపలకలు 10 6'×1'×1'	3500/-	350/-
4. గడియారములు 50.	2500/-	200/-

పి. అభిషేకం,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.
వెంకటగిరి.

శివారెడ్డి పద్యాలు

డి. కె. డబ్ల్యు. కాలేజి

కంటి డి. కె. డబ్ల్యు. కాలేజి ఫలితాలు
ఎంతో మెఱుగు ముందు కేసుకున్న,
మళ్లీ మార్కులిక్కడ మరికొన్న 'శివగామి'!
ఆ రిజల్ట్సు పెంచు ఆలోచించు!

ఆడవాళ్ళు రాజ్యమందుట్లో లెక్కల్లో
కూనమునుటా పుట్టుక్రొత్తనరుకు,
పిల్లలరికసంఖ్య పెంపుటాలరకున్న
తక్కువందలేరే తప్పుడేల!

కూరనారజేసి కూడొండి పెడతారు
అయ్యోరమ్మలయ్యా ఆడమగజ
విద్దెగఱవుతారు గద్దెక్కి రాజ్యాన్ని
యేలుతారు పురుషులేమిలెక్క?

సినిమాలపైన సిగరేట్లపైరేకు,
ప్రాకులాట బిల్లపాకిలంపె
మాపురేపురెప్పు మగపిల్లలకులేదు
చదువుసాము యింక సాగబోదు!

బెజవాడ మహిలత

కాలుమోపి తొల్లి కస్తూరి విద్యాల
యమున రాఫిరాగి, నమిలిమింగి
పడలు వొకటరెండు, పద్యాను కళ్యాణ
మట్టమరసి వీటా పిట్టమేత!

కన్నె మహిలత పదియా
ర్లన్నె మేల్మి పసిడిబొమ్మ,
వరుడు సురేంద్రుం
డన్న అన్వర్థనాముడు
అన్నిట బాగుంది జంట అక్షేపణలా.

ఆ సురేంద్రనాథు డబ్బాయి పైరెట్టు
అడుగు నేలమోప అవసరంల
అమ్మనీవు యింక ఆకాశయానంలో
యెక్కి తిరగవచ్చు లక్కిదాన్వు!

గుండాల కస్తూరి

పెండిబొమ్మ పెళ్లి గుండాల కస్తూరి,
కష్టరెడ్డి బిడ్డ రాజహంస
పూలదాటుమాటు పూర్తిగా నే బాళ్ళ
కలరు ఏమైంది కంట్రోలక్క.

పుష్పకాయరసము ప్రొద్దున్న సేవించి
ముందువంతికెళ్ళి విందుగుడిచి
నవ్వరించిలడ్డు దల్లంగమెంచేశ
రేపజెండ పీ. సి. రెడ్డి కాస్తా.

ఎండిప్రక్రమంత గుండాల రమణన్న
హోట్లకెళ్లి మినపవాడలు మొన్న
పెళ్ళినాడుబాస్తె ముల్లెంతగద్దాను
గొంతు దాటదాయె వింతహాస్తు!

పల్లెలు

(5 వ పేజీకారవ)

ధాన్యం కొల్చుకొని, డబ్బు చేతిలోపేసి పోయేపద్ధతికి రైతులు అలవాటుపడి వున్నారు. కార్పొరేషనువారు ఇవ్వాలంటే రైతు డిపాజిటుకట్టి, గోతాలు తెచ్చుకొని, ధాన్యంకొల్చి తీసుకుపోయి అప్పజెప్తే; వాళ్లు ఆ ధాన్యం నాణ్యాన్ని పరీక్షించి, కోతలు కోసి, నిల్వచేసి, డబ్బు యిచ్చేటప్పటికి రైతుకు పూపిరిపోతుంది. అసలు కొందరు రైతులవద్ద గోతాలకు డిపాజిట్ కట్టడానికి కూడా వసతి వుండదంటే సత్యదూరమైన విషయం కాదు. ఇట్లా కాకుండా మామూలు వ్యాపారస్తుడి వలెనే కార్పొరేషను కూడా వ్యవహరించను నియమించి, రైతు ఇంటివద్దనే కాతే పీర్పాటుచేస్తే, రైతుకు సౌకర్యంగా వుంటుంది. ఈ పద్ధతిలో ధర ఇదు పది తగ్గినా పరవాలేదు. ఫుడ్‌కార్పొరేషనువారు ఈ పద్ధతి ప్రవేశపెట్టడం అవసరం.

ఫుడ్‌కార్పొరేషనుకు సంబంధించి చెప్పదగిన విషయం ఇంకొకటుంది. ఐ. ఆర్. 8 ధాన్యమైతే కార్పొరేషను కొంటుందట; దానికైతేనే బోనస ఇస్తుందట; కాని 'జయ' పేరుచెప్తే కొనదట. జయ కొనమని ప్రభుత్వంనుండి వుత్తరువులులేవట! ఏమిటి ఈ అన్యాయం? ఐ. ఆర్. 8 కు, జయకు తేడాలేదు. రెండూ ఒకటే. మొదట ఐ. ఆర్. 8 వచ్చింది; దానిలోని కొన్ని లోపాలను సవరించి ఐ. ఆర్. 8-68 అని ఒకరకం వచ్చింది. ఇప్పుడు ఐ. ఆర్. 8 కంటే పంటలో, మరికొన్ని ఇతర విషయాల్లో మెరుగా 'జయ' రూపొందించబడింది. అటువంటప్పుడు ఐ. ఆర్. 8 ను తీసుకొని, 'జయ'ను నిరాకరించడం అర్థంలేని విషయం, ఆలోచనలేని సంగతి. మొలగొలుకులో చాలరకాలున్నాయి. సన్న మొలగొలుకు, బుడ్డమొలగొలుకు, కర్ర మొలగొలుకు, బల్కి హెచ్ 9-జవన్నీమొలగొలుకు రకాలు. వీటన్నిటికీ ప్రభుత్వం నిర్ణయించిన ధర ఒకటే. సన్న మొలగొలుకు అన్నిటికంటే నాణ్యమైన రకమని దానికి ప్రత్యేకధర ఇవ్వడంలేదు; మొలగొలుకు అని కాకుండా బల్క్ హెచ్ 9 అనే పేరున్నందువల్ల నిరాకరించడంలేదు, తక్కువ ధర ఇవ్వడంలేదు. అటువంటప్పుడు ఐ. ఆర్. 8 ను మాత్రం తీసుకొని, జయను నిరాకరించడమంతే, లోకజ్ఞానశూన్యతే అవుతుంది. ఫుడ్‌కార్పొరేషను అధికార్లు కేవలం కాగితంమీద వున్న జి. ఓ. ను నూస్తున్నారుకాని, వాస్తవిక దృష్టిని ప్రదర్శించడంలేదు. అసలు ఐ. ఆర్. 8, జయ ఒకేరకమని వుత్తరువులివ్వలేని ప్రభుత్వ అసమర్థత, అలంకరతనాన్ని నిందించాలనుకోండి!

ఏమైనా ఫుడ్‌కార్పొరేషను ధాన్యం కొనుగోలు విధానం రైతుకు సహాయకారి కాదు సరికదా; కార్పొరేషను దండగమారితనానికి కార్యాణంగా వుంటుంది. ఫుడ్‌కార్పొరేషనువాళ్ళు కొన్ని లక్షలు ఖర్చుపెట్టి ఒక రైసుమిల్లు కట్టారు. ఇప్పటి రూల్సు, విధానాల ప్రకారమైతే ఆ మిల్లు తలుపులు తీయాల్సిన అవసరం వుండకపోవచ్చు. ప్రక్కనున్న ప్రయివేటు మిల్లరు కొన్నట్టు కొనగలిగితేతప్ప; కేవలం మొలగొలుకే కాకుండా, తగ్గురకం ధాన్యాలు కూడా కొనగలిగితేతప్ప మిల్లుకు పని వుండదు, రైతులకు వుపయోగముండదు. రైతులకు వుపయోగంలేని కార్పొరేషను, రైసుమిల్లు, వారి ధాన్యం కొనుగోలు వ్యాపారం శుద్ధదండుగే అవుతవి. పరిమితమైన పరిధిలోనే ఫుడ్‌కార్పొరేషను ఇంత నిరుపయోగంగావుంటే; ఇందిరమ్మ కాంగ్రెస్ కోరుతున్నట్లు ఆహారధాన్యాల టోకు వ్యాపారమంతా ప్రభుత్వపరమైతే రైతులకు నరకమే కాబోతుందనిపిస్తున్నది. అభ్యుదయ రైతుసంఘంవాళ్లు ఈ విషయంలో ఆందోళన చేయడం, రాష్ట్రసివిల్ సప్లయిల మంత్రి శ్రీ సంజీవరెడ్డి సహాయపడడం అవసరం. ఇప్పుడు జిల్లాలో ఐ. ఆర్. 8, జయ ధాన్యం ఎక్కువగానే వున్నట్లుంది. వాటిని ప్రయివేటు వ్యాపారులు కొనడంలేదు; ఫుడ్‌కార్పొరేషను వారి ప్రమాణాలకు అవి నిలువవు. ఈ నిస్సహాయ పరిస్థితినుండి రైతును బయటవేయడం అవసరమని విజ్ఞప్తి చేస్తున్నాము.

కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ ఎం. ఎస్. పీరరాఘవన్ జూన్‌నెల పర్యటన కార్యక్రమం—

6-6-70 రాపూరు, తిరుగా నెల్లూరు; 7 కావలి; 8 నెల్లూరు; 9 గూడూరు; 10 నెల్లూరునుండి కోట; 11 తేది ఉదయగిరి; 12 నెల్లూరు; 13 నెల్లూరు-ఆత్మకూరు; 14 నెల్లూరు-బుచ్చిరెడ్డిపాలెం; 15 నెల్లూరు-బుచ్చి; 16 నెల్లూరు-ఇందుకూరుపేట; 17 నెల్లూరు-విడవలూరు; 18 నెల్లూరు-కోవూరు; 19 నెల్లూరు-వెంకటగిరి; 20 నెల్లూరు-వెంకటాచలం; 21 నెల్లూరు-సూళ్లూరుపేట; 25,26 నెల్లూరు; 30 నెల్లూరు.

ఈ నెలలో కలెక్టరుగారి పర్యటనంతా పంచాయతీ ఎన్నికల ఏర్పాట్ల పర్యవేక్షణగానున్నట్లుంది.

లింగసముద్రం తీర్మానం

రాళ్ళపాడు ప్రాజెక్టు ఏరియా కాల్వ రైతుసంఘ కార్యవర్గం వారు, లింగసముద్రం సర్పంచ్ శ్రీ లక్ష్మీనరసారెడ్డి చర్యలను విమర్శిస్తూ ఒకతీర్మానంచేశారు. తనవర్గం కానివారికి, తనవర్గంలో చేరనివారికి ఆయన అపకారం చేస్తున్నాడని; పేదరైతులకు సంబంధించి 500 ఎకరాల విస్తీర్ణం రాళ్ళపాడు ప్రాజెక్టు ఎడమకాల్వ క్రింద చేరకుండా, ఆ సర్వేనంబర్లను లక్ష్మీనరసారెడ్డి తొలగింపచేశాడని; పంచాయతీ ఎన్నికల దృష్టితో ఆయన ఇటువంటి పనులెన్నో చేస్తున్నాడని; ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఆ తీర్మాన సారాంశం.

ఇతరులెవ్వరూ వినకుండా ఈ సంఘం వారిని ఒకమాట అడుగుతాము: వ్యక్తిగత విషయాలను సంఘం చేపట్టడం సమంజసమా? ఒక పంచాయతీ ప్రెసిడెంటు ఎడమకాల్వక్రింద పేదల భూమి చేరకుండా చేస్తుంటే, ఇంత పెద్దసంఘం ఏమి చేస్తుందనది? ఈ విధంగా నిర్మొగమాటంగా అడుగుతున్నందుకు క్షమించండి!

మన్నెమాల విద్యుత్తు- ఎస్. ఇ. గారి లెక్కలు

కోటసమితిలోని మన్నెమాల గ్రామంలో, విద్యుచ్ఛక్తి సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ యర్రమిల్లి శ్రీకృష్ణమూర్తిగారు, గత 18 తేది విద్యుత్పనారోత్సవం జరిపారు. ఈ సందర్భంలో జరిగిన సభకు డివిజనల్ ఇంజనీరు శ్రీ శ్యామసుందర్ అధ్యక్షత వహించారు.

ఎస్. ఇ. శ్రీకృష్ణమూర్తి విద్యుచ్ఛక్తికి సంబంధించి ఆసక్తి జనకమైన లెక్కలు చెప్పుంటారు. విద్యుచ్ఛక్తి తలసరివాడకం అమెరికాలో 6000 యూనిట్లు; ఇండియాలో 80; ఆంధ్రప్రదేశ్‌లో 40; నెల్లూరుజిల్లాలో 25 యూనిట్లే! ఈ వివరాలన్నీ వారే చెప్పారు. విద్యుచ్ఛక్తి వాడకంలో నెల్లూరు వెనుకబడిన తనాన్ని అద్దంలోవలె చూపిస్తూ, ఎక్కువగా వాడుకొని అభివృద్ధి చెందవలసిందిగా కృష్ణమూర్తిగారు నెల్లూరు మండలీయులకు విజ్ఞప్తిచేశారు.

సమితిరాజా శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. నాయుడుపేట ఎ. ఇ. శ్రీ సుబ్బారెడ్డి, జె. ఇ. శ్రీ పి. బాబురావు; కోటసమితి అస్థానోపన్యాసకులు శ్రీ టి. మార్కండేయనాయుడు, శ్రీ టి. రామరాఘవరెడ్డి గారలు కూడా మాట్లాడారు.

గురుగుపాడు అగ్నిప్రమాదం

పొదిలిసమితిలోని గురుగుపాడులో గత 16 తేది అగ్నిప్రమాదం సంభవించింది. 30 ఇండ్లు కాలిబూడిదయ్యాయి; ధాన్యం గిన్యం బూడిదైనాయి. రెండుమేకలు సజీవంగా దహనమయ్యాయి. నష్టం 50 వేల రూపాయలుంటుంది. వంటచేయడంలో ఒక స్త్రీ అజాగ్రత్త ఇంత విపత్తుకు హేతువైంది. సమితి ప్రెసిడెంటు శ్రీ ఎం. రామరెడ్డి, డిప్టీతాసిల్దారు శ్రీ పి. వెంకటస్వామిరెడ్డిగారలు అగ్నిప్రమాద బాధితులను పరామర్శించారు.

బుచ్చిలో నాల్గవ బ్యాంకు

బుచ్చిలో రెండు రూరల్ బ్యాంకులున్నాయి; ఆంధ్ర బ్యాంకివారి శాఖవుంది; ఇప్పుడు సిండికేట్ బ్యాంకు శాఖ ప్రారంభింపబడింది. మొత్తానికి ఇంత చిన్న గ్రామీణ పట్టణంలో నాలుగు బ్యాంకులు వుండడమనేది అరుదైన విషయమే.

ఆంధ్రబ్యాంకి వ్యాపారం ప్రథమంలో నత్తనడకలా సాగినా, ఇప్పుడు వేగం పుంజుకొని డిపాజిట్లను అధికంగా ఆకర్షిస్తున్నది. ప్యాపనాడు [illegible] ఇస్తున్నది. మొన్న గోప్పగా ప్రారంభమైన సిండికేట్ బ్యాంకుకూడా సంది వ్యాపారమే రావచ్చు; రైతులు తదితరులకు ఎక్కువ సహాయమే జరుగవచ్చు.

కోట సన్మానం

కావలి హిందీ ప్రేమమండలివారు శ్రీ బాలకోటిరెడ్డిగారిని సన్మానించారు. శ్రీ బండి నాగరాజు పుపన్యసించారు.

Notice - Election

V. R. College & High School Old Boy's Constituency

Revised electoral roll, including those enrolled after 1-5-70 till 31-5-70 is published on the Notice Board of the Election Office at the College premises on 3-6-70. Objection applications regarding any of those in the said electoral roll will be received in the election office till 10-6-70. Each such application shall be accompanied by a fee of Rs. 2/- and all the applications will be disposed off in the election office commencing from 9 a.m. on 11-6-70 Objectors who are then present will be heard.

-M. A. SESHA REDDY
Election Authority. 3-6-70

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

గవర్నమెంటు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, నెల్లూరు.

1970-71 సం॥ క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్ల ట్రైనింగ్ కోర్సులోనికి ధరఖాస్తులు తగిన అభ్యర్థులనుండి కోరబడుచున్నవి. యీ దిగువచూపిన క్రాఫ్టు కోర్సులలో అభ్యర్థులకు తరిఫీదు ఇవ్వబడును.

క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్ కోర్సు- నేతపని (Weaving) ... 1 సంవత్సరము

లోగడ ఏ క్రాఫ్టు కోర్సులలో కాని తర్ఫీదు పొందియుండక S. S. L. C., పరీక్ష ప్యాసయినవారికిగాని లేక తదితర సమాన పరీక్షలు ప్యాసయినవారికి మాత్రమే ఈ కోర్సులో అర్హత గలదు. ఆంధ్రప్రదేశమునందు నివసించు అభ్యర్థుల నుండి ఎట్టిజీతమును వసూలుచేయబడదు. అడ్మిట్ అయిన ప్రతి అభ్యర్థికిని ప్రతినెల 1-కి రూ. 18/- లు చొప్పున స్టయిఫండు ఇవ్వబడును.

ధరఖాస్తుచేయు అభ్యర్థుల వయస్సు 1-7-1970 నాటికి 16 సం॥ లోపుగా, 25 సం॥ మించియున్న యుండరాదు. గవర్నమెంటు రికగ్నిషన పొందిన సెకండరి పాఠశాలలో మూడుసంవత్సరములు తక్కువకాకుండ సర్వీసుచేసియున్న అభ్యర్థుల వయోపరిమితి 35 సం॥ వరకు సడలింపబడును.

ప్రవేశముకోరు అభ్యర్థుల ధరఖాస్తు ఫారము మరియు ప్రాస్‌పెక్టస్ కొరకు ప్రిన్సిపాల్‌వారికి ధరఖాస్తుచేసి తెప్పించుకొన వలయును. అట్టి ధరఖాస్తులతోకూడ సొంత చిరునామాకల (35 పైసలు) ముప్పదిఅయిదు పైసలు స్టాంపు అంటించిన కవరు (23 సెం. మీ. పొడవు) ఒకటి జతపరచవలసెను.

పూర్తిచేసిన ధరఖాస్తుల అభ్యర్థుల నుండి ప్రిన్సిపాల్, గవర్నమెంటు కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్, నెల్లూరు వారికి 30-6-70 తేది గాని లేక అంతకులోపునగాని చేరవలయును. గడువుమించి చేరిన ధరఖాస్తులు త్రోసివేయబడును.

ప్రిన్సిపాల్,
గవర్నమెంటు కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్,
నెల్లూరు.

కావలి వాణీ ట్యుటోరియల్ కాలేజి

(స్థాపితం: 1963)

మెట్రిక్, పి. యు. సి. ఇంటరు, 10 వ తరగతి.

1970 మార్చి వెంకటేశ్వర మెట్రిక్ 66 2/3% పాస్. 1970 మార్చి ఇంగ్లీషు మీడియం మెట్రిక్ 100% పాస్.

అనుభవపూర్వకమైన ఉత్తమశిక్షణ- అత్యుత్తమ క్రమశిక్షణ రోజు 8 గంటలు క్లాసులు-రాత్రులందు, వేరువన ప్రిన్సిపాల్ ఎదురుగాకూర్చునివిద్యార్థులను చదివించుట.

7, 8 తరగతులు చదివినవారు 1 సం॥ లో మెట్రిక్ పాస్.

హాస్టలు, లెబొరేటరీ — వసతులు.

ఆర్. సుందరరావు B. A.
ప్రిన్సిపాల్.

దొడ్ల చెంచురామిరెడ్డి హరిజన బాలుర హాస్టలు మహమ్మదాపురం.

* * *

ఆత్మకూరు తాలూకా మహమ్మదాపురం గ్రామంలోవున్న పై హాస్టలులో చేరగోరు హరిజనబాలురు 15-6-70 తేదినుండి 20-6-70 తేదిలోగా చేరవలెను. 1,2,3 ఫారముల బాలురకు ఒక జత గుడ్డలు, పుస్తకములు ఉచితంగా యివ్వబడును.

బత్తెన లక్ష్మీనరసారెడ్డి,
కార్యదర్శి.

నర్సరావుపేట డి॥ము॥కోర్టులో

O.S.N. 355/68 E P. No. 58/70

వడ్లమూడి వెంకటసుబ్బమ్మ —వాది.
దేసువకొండ చిన వెంకటేశ్వరరాజు —ప్రతివాది.

యీ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టువారి ఎదుట 6—7—70 తేదిన వేలం వేయబడును కావలసినవారు పాట పాడుకోవచ్చును.

షెడ్యూలు

గుంటూరు డి॥నర్సారావుపేటతాలూకా చిల్కలూరిపేట సబురిజిష్ట్రారు యిలాకా గణపవరం గ్రామంలోని వేలం వేయబడు ఆస్తి వివరం:—

1). డి॥ నెం 67 రు యు 21-50 బ్లాకులో యు 3-0 లు శేరిమెర్క భూమికి హద్దులు తూర్పు చుండు రంగనాయకులు, దక్షిణం పిడపల్లి పుల్లమంద వగయిరాలు పశ్చిమ సిద్దాబత్తుని సాంబయ్య యీ హద్దులలోని యు 3-00 శేరిమెర్క భూమి.సర్కారుపాట రు. 4500/-

2). డి॥నెం. 130-E-1 యు 0-73 సెంట్లుకు హద్దులు తూర్పు రోడ్డు దక్షిణం పోలిశెట్టి సీతారామాంజనేయులు వగైరాలు పశ్చిమ డి॥వారు వుత్తరం కూరపాటి రాఘవరాజు యీ హద్దులలోని యు 0-73 సెంట్లు భూమి సర్కారుపాట రు 1000/-

J. D. కి పూర్తి హక్కుగలదు.

E C దాఖలా- (1) రు 3700-00 లకు 20-2-68 తేదిన మా [illegible] బ్యాంకి వారికి అస్వాధీనపు తనఖా- నర్సారావుపేటవారు సదరు తనఖాకు లోబడి వేలం కావలెను.

(2) రు. 3000/-లకు 12-3-68 తేది గంగా అమరయ్య, రావిపాటి సుబ్బారావులు J. D. పేర వ్రాయించి యిచ్చిన విక్రయం- సదరు విక్రయం J. D కొన్న ఆస్తి అయినందున పూర్తిగా వేలం కావలెను.

—కె. సూర్యనారాయణరెడ్డి
అడ్వొకేటు.



శాసనమండలి నెల్లూరుజిల్లా స్థానికసంస్థల నియోజకవర్గం ఓటర్లకు

డేగా రామగోపాలరెడ్డి

కృతజ్ఞతాభివందనములు

★ ★ ★ ★

నా అభ్యర్థిత్వాన్ని ఆశీర్వదించడమేకాక, పోటీలేకుండాచేసి, శాసనమండలి సభ్యుడయ్యే మహదవకాశాన్ని నాకుకల్గించిన మాన్యులు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారికి నా కృతజ్ఞతాభివందనములు తెలియజేసుకుంటున్నాను. మంత్రి శ్రీ నలమోతు చెంచురామానాయుడుగారు నాపేరును ప్రతిపాదించారు, ఆమోదానికి అహరహం కృషిజేశారు, నా ఏకగ్రీవ ఎన్నికకు మార్గమేర్పరచారు; నామీద ఇంత అనురాగ వాత్సల్యాలు చూపిన శ్రీ నాయుడుగారు చిరస్మరణీయులు. తమ అభ్యర్థిత్వాలు ఉపసంహరించుకొని కాంగ్రెస్‌సంస్థ పట్ల భక్తిని, నాపట్ల అభిమానాన్ని ప్రదర్శించిన శ్రీ ఎస్. వి. కృష్ణారెడ్డి తదితర మిత్రుల ఔదార్యం మరపురానిది. నా అభ్యర్థిత్వవిషయం విన్నంతనే ఉత్సాహాన్నిచూపి తమ సహాయ సహకారాలు అందించిన పోటరుమహాశయులకు; నా అభ్యున్నతిని కాంక్షించిన నా శ్రేయోభిలాషులకు నా హృదయపూర్వక నమస్కారములు. నాకు మీరందరు యిచ్చిన ఈ అవకాశాన్ని ప్రజాసేవకు సద్వినియోగం చేయగలనని విన్నవించుకుంటున్నాను.

—డేగా రామగోపాలరెడ్డి.

Edited, Printed and Published by N.Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)